PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
All Insurances Cashless Available | 24/7 Emergency Services | Ambulance Services
+91 85230 89599 | +91 86889 09384
Web: www.jaitrahospitals.com Mail: info@jaitrahospitals.com
Address: Beside ITI, NH 44, Chandra Nagar, Medchal, Telangana 501401.

విజయవాడ, హైదరాబాద్ | ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు | సంపుటి : 01 | సంచిక : 101 | శుక్రవారం, జూలై 17, 2026, | పేజీలు - 8 | వెల : 3 /-

## పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

**ఆరోగ్యం, ఆపరేషన్‌పై గవర్నర్ ఆరా**

**త్వరగా కోలుకుని మళ్లీ విధుల్లోకి రావాలని ఆకాంక్ష**



2లో

## 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**- బిజినెస్ జాబితాను విడుదల చేసిన సెక్రటరీ జనరల్**



**న్యూఢిల్లీ, జూలై 16:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బిజినెస్ లిస్ట్‌ను సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ గురువారం విడుదల

మిగతా2లో...



## టిటిడి సహకారంతో తిరుపతి జూపార్క్ అభివృద్ధి

**- స్పీకర్ అయ్యన్నా పాత్రుడు వెల్లడి**

**తిరుపతి, జూలై 16:** టీటీడీ సహకారంతో తిరుపతిలోని జూ పార్క్‌ను అభివృద్ధి చేయవచ్చని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. జూపార్క్ అభివృద్ధికి

మిగతా2లో...

## దేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత

**● అమరావతిలో రథయాత్ర నిర్వహించడం ముదావహం ● రథయాత్రలో రథాన్ని లాగిన సిఎం చంద్రబాబు**
**● అమరావతి, పోలవరం పూర్తి చేస్తామని ప్రకటన ● ఆధ్యాత్మిక చింతన జీవితంలో భాగం కావాలని పిలుపు**



**అమరావతి, జూలై 16:** భారతదేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత ఉందన్న సీఎం చంద్రబాబు, ఒడిశాలోని పూరీలో జరిగే రథయాత్రలో అందరూ పాల్గొనడం సాధ్యం కాదన్నారు. ప్రతిఏటా ఇక నుంచి జగన్నాథ రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇస్కాన్ ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. పూరీ రథయాత్రకు ఎంతో విశిష్టత ఉందని, అలాంటి కార్యక్రమాన్ని అమరావతిలోనూ చేపట్టడం ఆనందంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గుంటూరు జిల్లా వెంకటపాలెంలోని టీటీడీ వేంకటేశ్వర స్వామి

మిగతా2లో...



## రాష్ట్ర ప్రయోజనాలపై పార్లమెంట్‌లో గళం విప్పాలి ..

**- వైసీపీ ఎంపీలకు వైఎస్ జగన్ ఆదేశం**

**అమరావతి, జూలై 16:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఎదుర్కొంటు న్న ఇబ్బందులపై వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో ప్రస్తావనకు తీసుకురావాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించారు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్న సందర్భంగా తాడేపల్లి నివాసంలో వైసీపీ ఎంపీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా టెట్ పరీక్షల పేరిట

మిగతా2లో...

## ఎపిలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

**- సెప్టెంబర్‌లో మున్సిపల్ ఎన్నికలతో ప్రారంభం**



2లో

## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన బిజెపి ప్రజాప్రతినిధుల బృందం



**ఏలూరు, జూలై 16:** పోలవరం ప్రాజెక్టు పనుల తీరును గురువారం బిజేపీ ప్రతినిధుల బృందం పరిశీలించింది. తొలుత పోలవరం ప్రాజెక్టు సైటుకు చేరుకున్న కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలు శాఖా సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర బిజేపి అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి, శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అదోని ఎమ్మెల్యే డా.పి.వి. పార్థసారథి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే యన్.ఈశ్వర రావు, విశాఖపట్నం ఎమ్మెల్యే వి.విష్ణుకుమార్ రాజు, ఇరవై సూత్రాల కార్యక్రమం ( వికసిత్ భారత్- స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్) అమలు

మిగతా2లో...

## ఆక్వా రైతుల సబ్సిడీకి తిలోదకాలు ఇచ్చిన జగన్ ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరం

**ఆక్వా, నాన్ ఆక్వా ప్రాంతంగా విడదీసింది జగన్ ప్రభుత్వమే**

**కూటమి ప్రభుత్వం రాగానే అందరికీ విద్యుత్ సబ్సిడీ పునరుద్ధరించాం**

**- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**అమరావతి, జూలై 16:** ఆక్వా రైతుల విద్యుత్ సబ్సిడీ విధానాన్ని నిర్వీర్యం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు ఆక్వా రైతుల గురించి మాట్లాడటం ఆశ్చర్యకరమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఈ మేరకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఓ నోట్ ను విడుదల చేశారు. జగన్ ప్రభుత్వ హ యాంలోనే ఆక్వా ప్రాంతాన్ని ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌లుగా విభజించి వేలాది మంది రైతులను విద్యుత్ సబ్సిడీకి దూరం చేశారని మంత్రి పేర్కొన్నారు. జగన్ రెడ్డి తీసుకొచ్చిన ఈ విధానంతోనే ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ విధానాన్ని సరిదిద్దుతూ అర్హులైన ఆక్వా రైతులందరికీ విద్యుత్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించి ప్రతి అర్హులైన రైతన్నలకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్ అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం వ్యవసాయ రైతులతో పాటు ఆక్వా రైతులు, చేనేత కార్మికులు, స్వర్ణకారులు, నాయి బ్రాహ్మణులకు కూడా విద్యుత్ సబ్సిడీలు అందిస్తోందని మంత్రి గొట్టిపాటి వివరించారు. వివిధ వర్గాల జీవనోపాధికి అండగా నిలిచేలా విద్యుత్ రాయితీలను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో విద్యుత్ రంగంతో పాటు ఆక్వా రంగం, ఇతర కీలక వ్యవస్థలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని మంత్రి ఆరోపించారు. ఇప్పుడు ప్రజలను తప్పుదోవ

మిగతా2లో...



## బలప్రదర్శనగా జగన్ పరామర్శలు

**విశాఖ మత్స్యకారుల పరామర్శలోనూ అదే తంతు**

**జగన్ తీరుపై మండిపడ్డ హోంమత్రి అనిత**

**విజయనగరం, జూలై 16:** బాధితులను పరామర్శించడానికి వచ్చిన ప్రతిసారి జగన్ రెడ్డి బలప్రదర్శన చేస్తున్నారని ఆంధప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత దుయ్యబట్టారు. విశాఖపట్నం మత్స్యకారుల విషయాన్ని జగన్ అండ్ కో రాజకీయం చేయడానికి ప్రయత్నించి విఫలమైందని అనిత విమర్శించారు. వైసీపీ హయాంలో ఒక్క మత్స్యకారుడిని కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస ఘటనలో తప్పు ఎవరూ చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనను కూడా తాము సీరియస్‌గా తీసుకున్నామని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ నీచపు రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు. గురువారం విజయనగరంలో హోం మంత్రి అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మిగతా2లో...

## గొల్లప్రోలు, మూలపేట ఘటనలపై పవన్ సీరియస్

**సమగ్ర దర్యాప్తు జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోండి**

**కాకినాడ జిల్లా పోలీసులకు డిప్యూటి సిఎం పవన్ ఆదేశం**



**అమరావతి, జూలై 16:** కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు, యు. కొత్తపల్లి మండలం మూలపేట ప్రాంతా ల్లో జరిగిన ఘటనలపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్యం మత్తులో, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు

మిగతా2లో...

PRGI NO: APTEL/26/A1204
కింగ్ డైలీ న్యూస్ పేపర్
King Daily News Paper

# దేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత

(మొదటి పేజీ తరువాయి)

ఆలయం నుంచి జగన్నాథ రథయాత్రకు శ్రీకారం చుట్టారు. రథాన్ని లాగే ముందు ఒడిశాలోని పూరీలో జగన్నాథ స్వామికి నిర్వహించే ప్రత్యేక పూజలను సీఎం చంద్రబాబు నిర్వహించారు. అనంతరం అమరావతి రాజధాని నగర బృహత్ ప్రణాళికతో కూడిన చిత్ర పటాన్ని తలపై పెట్టుకుని అమరావతి విశ్వ నగరంగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పూరీలో నిర్వహించే సంప్రదాయ క్రతువులో భాగంగా జగన్నాథ రథం ముందు భాగాన్ని బంగారు చీపురుతో ఊడ్చి శుభ్రం చేశారు. ఆపై జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రమ్మలు ఆశీనులైన రథాన్ని తాడుతో లాగారు. సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, స్థానిక శాసనసభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు రథాన్ని లాగారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిలో మొదటిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక సేవతో పాటు ప్రజా సేవలో ఇస్కాన్, అక్షయపాత్ర ఫౌండేషన్‌లు చక్కగా పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 25 వేలకు పైగా పాఠశాలలు, అంగన్‌వాడీల్లో ఆహారం



అందిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున 500 కోట్ల మందికి ఆహారం అందించడం అరుదైన విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా ప్రతిరోజూ 1.80 లక్షల మంది విద్యార్థులకు అక్షయపాత్ర ఫౌండేషన్ ఆహారం అందిస్తోందని చెప్పారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయని, సామాజిక మాధ్యమాల ప్రతికూల ప్రభావం సమాజంపై పడుతోందని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. దీని కారణంగా కొన్ని కుటుంబాల్లో ఆత్మహత్యలు, చిన్నారులపై అఘాయిత్యాలు వంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. మన జీవితాల్లో ఒత్తిడి దూరం కావాలంటే ఆధ్యాత్మికత ఒక్కటే మార్గమని ఆయన పేర్కొన్నారు. మైక్రో ఫ్యామిలీలు కాకుండా ఉమ్మడి కుటుంబాలు ఉండాలని, అదే భారతీయ సంప్రదాయమని చెప్పారు. సమస్యలను, ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనేలా ఆధ్యాత్మిక మార్గంలో మనల్ని మనం మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీలో 5 వేల శ్రీవారి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించామని సీఎం చంద్రబాబు తెలిపారు. సమాజం మొత్తాన్ని ప్రశాంతంగా ఉంచే క్షేత్రాలే దేవాలయాలని, వాటి ఆధ్యాత్మిక శోభకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. నాణ్యమైన జీవనం లేకపోతే ఎంత సంపద ఉన్నా నిరర్థకమని గుర్తించాలని సూచించారు. భారతీయ సంస్కృతిని కాపాడేందుకు ఇస్కాన్ వంటి సంస్థలతో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేసి ఏపీ ప్రజలకు మేలు జరగాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జగన్నాథ స్వామి రథయాత్ర తలపెట్టగానే అమరావతిలో వర్షం కురిసి చల్లని వాతావరణం ఏర్పడిందని అన్నారు. ఆ స్వామి కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# గొల్లప్రోలు, మూలపేట ఘటనలపై పవన్ సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలను ఛిన్నాభిన్నం చేయడమే కాకుండా, సంబంధిత వ్యక్తుల భవిష్యత్తును కూడా అంధకారంలోకి నెడతాయని పేర్కొన్నారు. గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలం మూలపేట ప్రాంతాల్లో చోటుచేసుకున్న సంఘటనలే ఇందుకు నిదర్శనమని చెప్పుకొచ్చారు. ఈ రెండు ఘటనలపై కాకినాడ జిల్లా పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సున్నితమైన ప్రాంతాలు గుర్తించి అవగాహన సదస్సులు నిర్వహించాలని పవన్ కల్యాణ్ సూచించారు.కాగా, కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం మూలపేటలో ఓ వ్యక్తితో కొంతమంది యువకులకు గొడవ జరిగింది.

ఈ ఘటనలో పెదపూడి మండలం రామేశ్వరానికి చెందిన రాకేశ్ (25) అనే యువకుడు మృతిచెందాడు. తన అమ్మమ్మ వేమగిరి రమణమ్మ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బుధవారం మూలపేటకు రాకేశ్ వచ్చాడు. ఈ సందర్భంగా రాకేశ్ చెల్లి గ్రామంలోని ఓ దుకాణం వద్దకు వెళ్లగా, స్థానికంగా ఉన్న ఐదుగురు యువకులు ఆమెతో అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధించారు. ఈ క్రమంలో తన అన్న రాకేశ్.. ఐదుగురు యువకులను మందలించాడు. వీరిలో వంశీ అనే యువకుడు కోపంతో రాకేశ్‌ను చాకుతో పొడవడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. గొల్లప్రోలు నగర పంచాయతీ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ సంధ్య భర్త లింగం అర్జునుడు, తన స్నేహితులతో కలిసి దారపల్లి వాటర్ ఫాల్స్‌కు వెళ్లాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన స్థానికుడు బచ్చల మారుతి పవన్ కల్యాణ్ అనే వ్యక్తితో అర్జునుడికి ఓ విషయంలో గొడవ జరిగింది.

ఈక్రమంలో మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే అర్జునుడి కడుపులో బచ్చల మారుతి పవన్ కల్యాణ్ బలంగా పొడిచాడు. కత్తిపోట్లకు గురైన అర్జునుడిని పిఠాపురంలోని కార్తికేయ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అర్జునుడు ఆస్పత్రిలోనే మృతిచెందాడు. ఈ రెండు ఘటనలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పోలీసులు సమగ్ర దర్యాప్తు జరపాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.

# భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం

- పీపీపీ ప్రాజెక్టులతోనే వేగంగా అభివృద్ధి
- ప్రభుత్వ శాఖకూ ఓ ఫైనాన్షియల్ ప్లాన్
- నిరర్థకంగా ఉన్న ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగం
- మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై కేంద్రం ప్రశంసలు
- పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0 మార్గదర్శకాలు త్వరలో విడుదల
- పీపీపీ ప్రాజెక్టులు, పీపీపీ విధానంపై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి జూలై 16:** భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌తో కూడిన ప్రాజెక్టులే కీలకంగా మారనున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ఆర్థిక సంస్కరణలు, ప్రస్తుతం మౌలిక సదుపాయాల విప్లవం దేశంలో నడుస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతోనే వివిధ రంగాల్లో ప్రాజెక్టులు చేపట్టి వేగంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పీపీపీ కింద చేపట్టిన ప్రాజెక్టులు, ప్రభుత్వం చేస్తున్న వ్యయం తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం పోర్టులు, షిప్ యార్డులు, ఎయిర్ పోర్టులు, పర్యాటక ప్రాజెక్టులు సహా మొత్తం 260 ప్రాజెక్టులను పీపీపీ కింద చేపట్టినట్టు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు



ముఖ్యమంత్రికి వివరించారు. పరిశ్రమలు, మౌలికసదుపాయాలు, పురపాలక, టూరిజం, వైద్య కళాశాలలు, రహదారులు, సౌర విద్యుత్ లాంటి రంగాల్లో రూ.1,23,229 కోట్ల విలువైన ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం అన్ని పీపీపీ ప్రాజెక్టులనూ సస్టెయినబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని... ప్రతీ ప్రాజెక్టు వద్దా ఆర్థిక కార్యకలాపాలకు అవకాశం ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్రం ఇచ్చే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ లాంటి వాటిని కూడా సమర్థంగా వినియోగించుకోవాలని అన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సమర్థంగా నడిపేందుకు అవసరమైన మెకానిజమ్ సిద్ధం చేయాలని సూచించారు. కోస్టల్ టూరిజం ప్రాజెక్టుల్లో స్థానిక మత్స్యకారులను కూడా భాగస్వాములను చేసి వారికి ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 21 ప్రధాన దేవాలయాల వద్ద పబ్లిక్ టచ్ పాయింట్ల వద్ద మెరుగైన మౌలిక సదుపాయాలు, ఆర్థిక కార్యకలాపాలకు అవకాశాలు కల్పించాలన్నారు. విజయవాడ, తిరుపతిలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు రూ.178 కోట్ల వీజీఎఫ్‌ను కేంద్రం ఇస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మెడికల్ కాలేజీలకు రూ.1,468 కోట్ల వీజీఎఫ్ రానుందని.. ఈ ప్రాజెక్టులు చేపట్టిన విధానంపై కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని అధికారులు తెలిపారు. వచ్చే కేబినెట్‌కు నూతన విధానంఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం-వీజీఎఫ్ పాలసీ 1.0 ను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చకు పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వేర్వేరు విధానాలను కూడా అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాల మేరకు ప్రతీ ఏటా పీపీపీ కింద రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కింద వీటిని చేపట్టాల్సి రావొచ్చని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం స్వర్ణాంధ్ర విజన్ మైక్రో, మ్యాక్రో లక్ష్యాలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలని అన్నారు. ఎప్పటికప్పుడు లోటుపాట్లను సరిదిద్దుకుంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

# బలప్రదర్శనగా జగన్ పరామర్శలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. బోటు గల్లంతైన వెంటనే ప్రభుత్వం స్పందించి నేవీ అధికారులకు సమాచారం అందజేసిందని తెలిపారు. వెంటనే 72 గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. జగన్ హయాంలో పోలీసులను వాడుకున్నారే తప్పా వారి సంక్షేమాన్ని ఎందుకు పట్టించుకోలేదని అనిత ప్రశ్నించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పెండింగ్‌లోని పరిహారం చెల్లిస్తామని మాటిచ్చారు. జిందాల్ పరిశ్రమకు సంబంధించి రైతులకు కూడా పరిహార చెక్కులను వెంటనే చెల్లిస్తామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు



# పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

**హైదరాబాద్,జూలై 16:** కుడి భుజానికి శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ మర్యాదపూర్వకంగా పరామర్శించారు. పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన గవర్నర్.. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శ అనంతరం గవర్నర్, పవన్ కల్యాణ్ నివాసంలోని లైబ్రరీని కూడా సందర్శించారు. అక్కడ రచయితలు, పరిశోధకులు, విశ్లేషకులు, ప్రజా విధాన రూపకర్తలు రచించిన పలు విలువైన పుస్తకాలను పరిశీలించారు. పుస్తకాలలోని అంశాలు, సమకాలీన సామాజిక, పరిపాలనా, ప్రజా విధానాలపై పవన్ కల్యాణ్‌తో గవర్నర్ ఆసక్తికరంగా చర్చించారు. ఈ సందర్భంగా పవన్ అభ్యర్థన మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఒక పుస్తకంపై తన ఆటోగ్రాఫ్ కూడా చేశారు. ఈ ఆత్మీయ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. తన ఆరోగ్యాన్ని తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చి పరామర్శించిన గవర్నర్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ చూపిన ఆప్యాయత, శుభాకాంక్షలు తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ కొద్దిసేపు పలు సమకాలీన అంశాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.

# 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కేంద్ర ప్రభుత్వం 5 కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచేందుకు చట్ట సవరణ చేయనుంది. గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకుల నేపథ్యంలో ఆదాయపు పన్ను చట్టంలో కీలక సవరణలు చేపట్టనుంది. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లుపై ఈ సమావేశాల్లో చర్చించి.. ఆమోదం తెలపనుంది. ఉభయ సభల సంయుక్త కమిటీ పరిశీలనలో ఉన్న 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు'పై తుది నిర్ణయం తీసుకోనుంది. జనన, మరణాల ఆలస్యం రిజిస్ట్రేషన్ల నిబంధనలను మరింత కఠినతరం చేయనుంది. జాతీయ గౌరవానికి భంగం కలిగించడాన్ని నిరోధించే చట్టానికి మరికొన్ని సవరణలు చేయనుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఆలస్యపు చెల్లింపుల పరిష్కారం కోసం సరికొత్త బిల్లులను ఈ సమావేశాల్లో తీసుకురానుంది. ఉాష్ట్రాలు సొంతంగా ఫెసిలిటేషన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసుకునేలా చట్ట సవరణ చేయనుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అదనపు నిధుల వ్యయంపై లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించనుంది. ఆగస్ట్ 13వ తేదీతో ఈ వర్షాకాల సమావేశాలు ముగుస్తాయి.

# టీటీడి సహకారంతో తిరుపతి జూపార్క్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

టీటీడీ సహకారం కోరుతామని పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీ వన్యప్రాణి - పర్యావరణ పరిరక్షణ అసెంబ్లీ కమిటీ గురువారం తిరుపతిలోని ఎస్వీ జూపార్కును సందర్శించింది. జూపార్క్‌లో ఓ మొక్కను ఆ కమిటీ అధ్యక్షుడు, స్పీకర్ అయన్నపాత్రుడు నాటారు. అనంతరం సమీక్ష సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతిలోని జూపార్క్‌లో సరైన సౌకర్యాలు లేకపోవడంతోనే సందర్శకులు రావడం లేదని తెలిపారు. ఆసియాలోనే తిరుపతి జూపార్క్ అతిపెద్ద విస్తీర్ణం కలిగిన ప్రాంతమని వెల్లడించారు. జూపార్క్ అభివృద్ధిపై ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. తిరుమల శ్రీవారి ఆశీస్సులతో తమ అబ్బాయి రాజ్యసభ ఎంపీ అయ్యారని అయన్నపాత్రుడు పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాలపై పార్లమెంట్‌లో గళం విప్పాలి ..

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులకు గురవుతున్న ఉపాధ్యాయుల సమస్యలను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లి రద్దు చేయాలని కోరాలని సూచించారు. అమరావతి పేరిట కూటమి నాయకులు దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. పూలింగ్‌కు భూములు ఇవ్వని రైతులపై దారుణాలకు దిగుతున్నారని వివరించారు. సోషల్ మీడియా పేరుతో చంద్రబాబు తీవ్ర అరాచకాలకు పాల్పడుతున్న విషయాన్ని, ఆక్వా రైతుల సమస్యలను సభా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

# ఎపిలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

**అమరావతి, జూలై 16:**ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నాయి. తొలుత మున్సిపల్ ఎన్నికలను సెప్టెంబర్‌లో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఎన్నికలకు సంబంధించి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా ఏపీ సర్కార్ భావిస్తోంది. ఈ నెల 27వ తేదీ నుంచి 45 రోజుల పాటు తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా నియోజకవర్గాల్లో ఇంటింటికీ వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రతిపక్ష నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్ ఎన్నికల ప్రచారంగా ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు జోనల్ కోఆర్డినేటర్లు, పార్టీ నేతల సమావేశంలో టీడీపీ అగ్రనేతలు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఖాళీగా ఉన్న నియామక పదవులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

# పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన బిజెపి ప్రజాప్రతినిధుల బృందం

(మొదటి పేజీ తరువాయి)

చైర్మన్ లంకా దినకర్, ఏపి ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, తెలుగుభాషా అకాడమీ చైర్మన్ రాయపాటి డేవిడ్ విల్సన్ లు కలిసి పోలవరం ప్రాజెక్టు పనులు ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. ముందుగా ప్రాజెక్టు వ్యూపాయింటు నుండి ప్రాజెక్టు పనులు ప్రగతిని ఇంజనీరింగు బృందం వివరించారు. అనంతరం పవర్ హౌసు, అండర్- స్కియరు కాఫరు డ్యామ్ నుండి గ్యాప్-1 గ్యాప్ -11, స్పిల్ వే, తదితర ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో ఇంజనీరింగు అధికారులు ప్రాజెక్టు పనులు పురోగతిపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్లు ద్వారా వివరించారు. పర్యటన ఆద్యంతం పనులు పురోగతికి ఇంజనీరింగు అధికారులను అడిగి తెలుసుకుంటూ, త్వరితగతిన పూర్తిచేసేందుకు అన్ని చర్యలను తీసుకుని నిర్ణీత సమయానికి పూర్తి చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు.ఎక్స్ అఫీషియో జాయింటు కలెక్టరు వి.అభిషేక్, రంపచోడవరం ఐటిడిఏ పీవో యస్.ప్రశాంత్ కుమార్, ఇంజనీరు ఇన్ చీఫ్ కె.నరసింహామూర్తి, పోలవరం ఇరిగేషన్ యస్ఇ ఆర్.రామచంద్రరావు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు బొల్లిన నిర్మల కిషోర్, గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా బిజెపి అధ్యక్షులు సి.హెచ్. విక్రమ్ కిషోర్, మెగా ప్రతినిధులు, ఇంజనీరింగు బృందం, అధికారులు, బిజెపి నాయకులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## ఆక్వా రైతుల సబ్సిడీకి తిలోదకాలు ఇచ్చిన జగన్ ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరం

(మొదటి పేజీ తరువాయి)

పట్టించేలా అసత్య ప్రచారం చేస్తూ జగన్ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న యాత్రలు, పర్యటనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయ స్వలాభం కోసమేనని మంత్రి గొట్టిపాటి అన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# సంపాదకీయం



## దేశంలో డీ లిమిటేషన్ రాజకీయాలు !

మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కార్ దృష్టి అంతా ఇప్పుడు డీలిమిటేషన్‌పై ఉంది. ఈనెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో ఈసారి ఎలాగైనా గండం గట్టెక్కేందుకు అవసర మైన వ్యూహాలతో సిద్ధం అవుతోంది. ఆయా రాష్ట్రాల్లోని రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని ముందుకు సాగబోతున్నట్లు తాజా పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని ఈ సమావేశాలు బహుశా నిరూపించనున్నాయి. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు ముందు దేశ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ 131వ సవరణ బిల్లు మళ్లీ చర్చకు రావచ్చున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ బిల్లును ఆమోదించాలంటే లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ఇటీవల మారుతున్న రాజకీయ సమీకరణాలు ఎన్డీఏ ప్రభుత్వానికి ఈ లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలను మరింత పెంచుతున్నాయనే చర్చ సాగుతోంది. గతంలో ఈ బిల్లుకు తగిన మద్దతు లభించక పోవడంతో అది ఆమోదం పొందలేదు. అయితే ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్‌లో చోటుచేసుకున్న పరిణామాలు, శివసేనలో జరిగిన మార్పులు, అలాగే శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గం నుంచి వస్తున్న సంకేతాలు ఎన్డీఏకు అనుకూలంగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా సుప్రియా సూలే చేసిన వ్యాఖ్యలు ఈ అంశంపై కొత్త చర్చకు దారితీశాయి. డీలిమిటేషన్ విషయంలో అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగేలా లోక్‌సభ సీట్లను 50 శాతం వరకు పెంచితే తమ పార్టీ సానుకూలంగా ఆలోచించే అవకాశముందని సుప్రియా సూలే వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. గతంలో ఇదే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా సీట్ల పెంపుపై చర్చించేందుకు సిద్ధమని పేర్కొనడం ఇప్పుడు మరోసారి ప్రస్తావనకు వస్తోంది. ఇటీవల ఎన్సీపి అధినేత శరద్ పవార్‌ను మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండే కలుసుకుని చర్చించారు. బయటకు సాదాసీదా భేటీ అయినా రేపటి పార్లమెంట్ సమావేశాల్లో మద్దతకు సంబంధించిన వ్యవహారం సాగిందనే అంటున్నారు. ఇప్పటి రాజకీయ పరిస్థితుల్లో ఎన్డీఏకు ఇప్పటికే ఉన్న బలానికి అదనంగా తిరుగుబాటు చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, శివసేన నుంచి మారిన సభ్యులు, శరద్ పవార్ వర్గానికి చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడంలో డీఎంకే వైఖరి అత్యంత కీలకంగా మారింది. డీఎంకేకు చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే ప్రభుత్వం లక్ష్యానికి మరింత చేరువ అవుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ద్వారా 2011 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ స్థానాల పునర్విభజన, సీట్ల సంఖ్య పెంపు, అలాగే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు సంబంధించిన అంశాలు వేగవంతం చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. అందుకే ఈ బిల్లుకు కేంద్రం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అయితే, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై ఇంకా పూర్తి స్థాయిలో తమ వైఖరిని వెల్లడించలేదు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశాలపై గతంలో వ్యక్తమైన ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలను ఒప్పించే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తర్వాత డీలిమిటేషన్ బిల్లుపై ఎలాంటి చర్చ జరుగుతుంది..ఎన్డీఏ మూడింట రెండు వంతుల మెజారిటీని సమీకరించగలదా.. శరద్ పవార్ వర్గం, డీఎంకే వంటి పార్టీల తుది నిర్ణయం ఎలా ఉంటుంది.. అనే అంశాలపై దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సమావేశాల్లో జరిగే పరిణామాలు దేశ రాజకీయ దిశను ప్రభావితం చేసే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో గతంలో ఇండియా కూటమిలో ఉన్న డిఎంకె బయటకు వచ్చింది.దీంతో డిఎంకె కూడా కొంత మెత్తబడి ఎన్‌డిఎకు అనుకూలంగా మారనుందన్న సమాచారం. మరోవైపు తమిళనాడులో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఆ రాష్ట్రంలోని ఇండియా కూటమిలో విభేదాలు మరింత బయటపడుతున్నాయి. సీఎం జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో చేతులు కలిపేందుకు ద్రవిడ మున్నేట్ర కళగం(డీఎంకే) విముఖత చూపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న పార్టీలు.. జాతీయ స్థాయిలో మాత్రం కూటమిలో భాగస్వాములుగా కొనసాగవచ్చని విడుతలై చిరుతైగల్ కట్చి(వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ సూచించారు. దీనికి కాంగ్రెస్ మద్దతు తెలుపగా.. డీఎంకే మాత్రం ససేమిరా అంటోంది. ఈ సందర్భంగా డీఎంకే ఎంపీ గణపతి పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 'ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొమ్మిదేళ్లుగా మాతో ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు టీవీకేకు మద్దతిస్తోంది. ఇది వెన్నుపోటుతో సమానం. మంత్రి పదవుల కోసమే కాంగ్రెస్ డీఎంకేను వదిలేసింది. ఇప్పుడు వీసీకేను మధ్యవర్తిగా వాడుకుంటూ మళ్లీ డీఎంకేను ఒప్పించే ప్రయత్నం చేస్తోందని వ్యాఖ్యానించారు. కేరళ, బెంగాల్ తరహా రాజకీయాలు తమిళనాడులో పనికిరావని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రస్తుతం.. తమిళనాడులో టీవీకే మూడో ప్రధాన రాజకీయ పార్టీగా అధికారంలోకి వచ్చిందని, దీంతో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. అంతేకాకుండా.. ప్రస్తుతం పార్లమెంట్‌లో ఒక్క ఎంపీ కూడా లేని టీవీకేను ఇండియా కూటమిలో భాగంగా పరిగణించాలా అనే అంశంపైనా చర్చించాల్సిన అవసరముందని రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ తమను వదులుకోవడం ద్వారా అది ఇండియా కూటమికే నష్టం చేకూరుస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. మొత్తంగా ఇప్పుడు బిజెపి గేమ్‌ప్లాన్ బాగా వర్కవుట్ అయ్యేలా కనిపిస్తోంది.

# నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం

**• 5 లక్షలకు 111 ప్రశ్నలు విక్రయం • సిబిఐ నివేదికలో వెలుగులోకి కీలక విషయాలు**




**న్యూఢిల్లీ,జూలై16:** నీట్‌-యూజీ 2026 ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. రసాయన శాస్త్ర ప్రశ్నపత్రాల సెట్లలోని 111 ప్రశ్నలను రూ.5 లక్షలకు విక్రయించినట్లు ఆధారాలు లభించాయని సీబీఐ తెలిపింది. ఈ మేరకు కేసు దర్యాప్తు వివరాలను ప్రత్యేక కోర్టుకు వెల్లడించింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు శివరాజ్ రఘునాథ్ మోటేగావ్‌కర్ బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన నివేదికలో సీబీఐ పలు కీలక ఆధారాలను ప్రస్తావించింది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన శివరాజ్.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రశ్నపత్రాల రూపకల్పన కమిటీలో సభ్యుడైన పీవీ కులకర్ణి నుంచి నీట్ ప్రశ్నలను సేకరించినట్లు దర్యాప్తు సంస్థ తెలిపింది. కులకర్ణి నిర్వహించిన కోచింగ్ తరగతులకు శివరాజ్ కుమారుడు హాజరయ్యాడని పేర్కొంది. కేసు దర్యాప్తులో భాగంగా శివరాజ్ ఫోన్‌ను పరిశీలించగా.. అందులో 36 ఫొటోలు లభించినట్లు సీబీఐ తెలిపింది. వాటిలో చేతితో రాసిన 132 రసాయన శాస్త్ర ప్రశ్నలు ఉండగా.. అందులో 111 ప్రశ్నలు నీట్ యూజీ 2026 మాస్టర్ పేపర్‌లోని ప్రశ్నలతో సరిపోలినట్లు వెల్లడించింది. రసాయన శాస్త్ర ప్రశ్నలకు సంబంధించిన చేతిరాత నోట్స్ నిందితుడు రాసినవేనని తాము భావిస్తున్నట్లు కోర్టుకు సీబీఐ తెలిపింది. మే 3న జరిగిన నీట్ పరీక్షకు దాదాపు 10 రోజుల ముందు ఈ ఫొటోలు తీసినట్లుగా దర్యాప్తు సంస్థ గుర్తించింది. ఈ కేసులో ఇప్పటివరకు 13 మందిని అరెస్టు చేయగా.. వారందరూ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నట్లు సీబీఐ తెలిపింది. పేపర్ లీకేజీ ఆరోపణల నేపథ్యంలో మే 3న నిర్వహించిన నీట్‌-యూజీ 2026 పరీక్షను రద్దు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం జూన్ 21న మళ్లీ పరీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో నీట్‌- ప్రశ్నపత్రం లీక్ కేసులో సీబీఐ ఢిల్లీ కోర్టుకు కీలక వివరాలు వెల్లడించింది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు శివరాజ్ మోటెగావ్‌కర్ మొబైల్ ఫోన్‌లో 136 చేతిరాత ప్రశ్నల్లో 111 ప్రశ్నలు ఎన్‌టీఏ రూపొందించిన క్వశ్చన్ పేపర్ సెట్‌తో సరిపోలినట్లు సీబీఐ కోర్టుకు తెలిపింది.లాతూర్‌లో రేణుకై కెమిస్ట్రీ క్లాసెస్ నిర్వహిస్తున్న శివరాజ్ మోటెగావ్‌కర్, 'మోటెగావ్‌కర్ సర్స్ ఆర్‌సీసీ' పేరుతో సుమారు 1.68 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్న యూట్యూబ్ ఛానెల్‌ను కూడా నిర్వహిస్తున్నాడు. అతను ఉపయోగించిన మొబైల్ ఫోన్‌ను సీబీఐ పరిశీలించగా, అందులో కెమిస్ట్రీకి సంబంధించిన 132 చేతిరాత ప్రశ్నలు ఉన్న 36 ఫొటోలు లభించాయి. వాటిలో ఐదు ఫొటోలు ఒకే విధంగా ఉండగా, మిగిలిన ఫొటోల్లో ఉన్న చేతిరాత ప్రశ్నలు శివరాజ్ మోటెగావ్‌కర్ రాసినవేనని సీబీఐ భావిస్తోంది. సీబీఐ దర్యాప్తు ప్రకారం.. మే 3న జరిగిన నీట్‌-యూజీ 2026 పరీక్షకు దాదాపు 10 రోజుల ముందే, అంటే ఏప్రిల్ 23న శివరాజ్ మోటెగావ్‌కర్‌కు లీకైన ప్రశ్నలు అందినట్లు తెలుస్తోంది. లాతూర్‌కు చెందిన డాక్టర్ మనోజ్ శిరూరే, మాజీ ఎన్‌టీఏ ప్యానెల్ సభ్యుడు, రిటైర్డ్ కెమిస్ట్రీ లెక్చరర్ పీవీ కులకర్ణి ద్వారా ఈ ప్రశ్నలు మోటెగావ్‌కర్‌కు చేరినట్లు సీబీఐ తెలిపింది. ఇందుకోసం రూ.5 లక్షలు చెల్లించినట్లు కూడా ఆరోపించింది. ఈ కేసులో ఇప్పటికే మోటెగావ్‌కర్‌ను అరెస్టు చేసిన సీబీఐ, అతని బెయిల్‌ను వ్యతిరేకిస్తూ ఢిల్లీ కోర్టుకు సమర్పించిన నివేదికలో ఈ వివరాలను వెల్లడించింది. అలాగే, లీకైన ప్రశ్నపత్రం పీడీఎఫ్ కాపీలను టెలిగ్రామ్ ద్వారా రూ.10 లక్షలకు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పరీక్షకు కొన్ని వారాల ముందే 410 ప్రశ్నలతో కూడిన 150 పేజీల 'అంచనా ప్రశ్నపత్రం'ను కొంతమంది అభ్యర్థులకు అందించినట్లు సీబీఐ తెలిపింది. అందులోని సుమారు 120 ప్రశ్నలు నీట్‌-యూజీ 2026 కెమిస్ట్రీ ప్రశ్నపత్రంలో వచ్చిన ప్రశ్నలతో సరిపోలినట్లు దర్యాప్తులో తేలింది. దీంతో పరీక్షకు ముందే ప్రశ్నపత్రంలోని కీలక ప్రశ్నలు కొందరి చేతికి చేరినట్లు సీబీఐ దర్యాప్తులో గుర్తించింది.

# సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యంపై ఆందోళన

**• అతడిని కాపాడాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశం**



**న్యూఢిల్లీ,జూలై16:** పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. అతడి ఆరోగ్యాన్ని కాపాడాలని ఆదేశించింది. రెండు వారాలకుపైగా దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో గత నెలాఖరులో దీక్ష ప్రారంభించగా.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. దాంతో దిల్లీ హైకోర్టు జోక్యం చేసుకుంది. ఆయన ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వ వైద్యుడి పర్యవేక్షణలో ఎటువంటి వైద్య చికిత్సలైనా అందించాలని గురువారం కేంద్రాన్ని ఆదేశించింది. ప్రతిపౌరుడి ప్రాణం అమూల్యమైంది. అలాంటి ప్రాణాలు కాపాడటానికి ప్రభుత్వాలు అన్ని ప్రయత్నాలు చేయాలని న్యాయస్థానం పేర్కొంది. మరో 48 గంటలు ఈ నిరాహారదీక్ష ఇలాగే కొనసాగితే 59 ఏళ్ల వాంగ్‌చుక్ ప్రాణాలకు ప్రమాదం వాటిల్లొచ్చంటూ బుధవారం హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వాంగ్‌చుక్ గురించి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేసిన పిటిషనర్.. ఆయనకు బలవంతంగా ఆహారం అందించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. తాజా ఆదేశాలు జారీ చేసింది. 19 రోజులుగా వాంగ్‌చుక్ దీక్ష చేస్తున్నారు. ఇన్ని రోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో ఆయన 9 కేజీల వరకు బరువు తగ్గారని వైద్యనిపుణులు చెప్తున్నారు. తాజాగా తన మద్దతుదారులను ఉద్దేశించి ఆయన ఒక వీడియో విడుదల చేశారు. నా ఆరోగ్యం క్షీణించిన మాట వాస్తవమే. కానీ అత్యంత ప్రమాదకర స్థితికేం దిగజారలేదు. నిరాహార దీక్ష విరమించాలని నన్ను అడగడానికి బదులు జులై 20న 'చలో సంసద్' పేరిట పార్లమెంట్ వరకు నిర్వహించే శాంతియుత మార్చ్‌లో భాగం కావాలని మద్దతుదారులను ఆయన కోరారు.

# 9వ తరగతిలో మూడో భాషపై సుప్రీం అభ్యంతరం

**• బోర్డు పరీక్షలకు పునాది వేసే మస్యంలో ఒత్తిడి తగదని వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,జూలై16:** 9వ తరగతి విద్యార్థులకు మూడో భాషను తప్పనిసరి చేయడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. బోర్డు పరీక్షలకు పునాది వేసే ఈ దశలో కొత్త భాషను ప్రవేశపెట్టడం విద్యార్థులపై అదనపు ఒత్తిడిని పెంచుతుందని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో 9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టవద్దని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. సీబీఎస్ఈ అమలు చేస్తున్న మూడు భాషల విధానాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. కొత్త భాషను నేర్చుకోవడం మంచిదేనని, అయితే బోర్డు పరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో విద్యార్థులపై అదనపు భారం వేయడం సమంజసం కాదని అభిప్రాయపడింది. కొత్త భాషను చిన్న తరగతుల నుంచే బోధిస్తే విద్యార్థులకు అలవాటు కావడానికి సమయం దొరుకుతుందని పేర్కొంది. ఇటీవల




సీబీఎస్ఈ 9వ తరగతి నుంచి మూడు భాషల విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో తల్లిదండ్రులు, పాఠశాలలు, విద్యార్థుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అమలుకు తగిన సమయం ఇవ్వలేదని, తగిన పాఠ్య పుస్తకాలు అందు బాటులో లేవని, అలాగే ఇతర సౌకర్యాలు కూడా పూర్తి స్థాయిలో లేవని విమర్శలు వచ్చాయి. కాగా, సుప్రీం కోర్టు ప్రస్తుతం ఈ విధానాన్ని పూర్తిగా నిలిపివే యలేదు. అయితే 9వ తరగతిలో మూడో భాషను తప్పనిసరి చేయడంపై కేంద్రం మరోసారి ఆలోచించా లని స్పష్టం చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణలో కేంద్రం, సీబీఎస్ఈ తమ వైఖరిని వివరించనున్నాయి.

# కురుబ వర్గానికి రాజకీయ గుర్తింపు కోరుతూ మంత్రి లోకేష్‌కు వినతి



**వాల్మీకిపురం జూలై 16:** రాష్ట్రంలో కురుబ (బీసీ–బి) సామాజిక వర్గానికి రాజకీయంగా, నామినేటెడ్ పదవుల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాలని ఏపీ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ వలిగట్ల వెంకటరమణ రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జమ్మలమడుగు పర్యటన సందర్భంగా మంత్రి లోకేష్‌ను కలిసిన వెంకటరమణ, కురుబ సామాజిక వర్గానికి ఇచ్చిన రాజకీయ హామీలను అమలు చేయాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన కురుబ వర్గానికి ఎమ్మెల్సీ లేదా టీటీడీ పాలకమండలిలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంలో కురుబ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం అవసరాన్ని వివరించినట్లు వెంకటరమణ తెలిపారు. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు






**కర్నూలు జూలై 16 :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక దుపాడులో గల అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ లో గురువారం సైబర్ క్రైమ్స్ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి హాజరయ్యారు. జడ్జి మాట్లాడతూ సమాజంలో ఆన్ లైన్ లలో అనేక రకాలుగా సైబర్ నేరాలు జరుగు చున్నాయని తెలిపారు. వాటిని ఎలా ఎదుర్కొని తమను తాము ఎలా రక్షించు కోవాలో వివరించారు. ఐసిఐసిఐ బ్యాంక్ రీజినల్ హెడ్ విశాల్ గారు మనీ సంబంధిత ఆన్లైన్ మోసాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టూడెంట్స్ కు వివరించారు. బ్యాంకులు ఎప్పుడు ఫోన్ చేసి ఏటీఎం కార్డు పిన్ నెంబర్ మరియు ఓటీపీలను అడగవని చెప్పారు. అనుమానాస్పద లింకులని డౌన్లోడ్ చేసుకోవద్దని తెలిపారు. కర్నూలు సైబర్ క్రైమ్ సీఐ ప్రవీణ్ కుమార్ ఆన్లైన్లో జరిగే మోసాల ను గురించి వాటిని ఎలా ఎదుర్కోవాలి అని వివరించారు. ఏదైనా సైబర్ నేరం జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని తెలిపారు. నేరం జరిగిన వెంటనే కంప్లైంట్ చేస్తే మనీ రికవరీ ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు. డిజిటల్ అరెస్టు మొదలైన వాటిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టూడెంట్స్ కు వివరించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు సైబర్ క్రైమ్స్ పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన స్టూడెంట్స్ కు కర్నూలు లయన్స్ క్లబ్ ఆఫ్ మెల్విన్ జోన్స్ సంస్థ ప్రతినిధి డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ సహకారంతో జడ్జి చేతుల మీదుగా స్టూడెంట్ లకు సర్టిఫికెట్లను అందజేశారు. అశోక మహిళా ఇంజనీరింగ్ కాలేజి హెడ్ అఫ్ డిపార్ట్మెంట్ జావీద్, లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సీఐ ప్రవీణ్ కుమార్, ఐసిఐసిఐ బ్యాంక్ రీజనల్ హెడ్ విశాల్, చీఫ్ మేనేజర్ రవిశంకర్, బ్రాంచ్ మేనేజర్ మహమ్మద్ గౌస్, డిప్యూటీ మేనేజర్ జయరాం, లెక్చరర్లు, కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్ల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- అన్ని శాఖల సమన్వయంతో సంక్షేమ కార్యక్రమాలు

**సమర్ధవంతంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**




**కర్నూలు జూలై 16:** ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అడ్వైజరీ బోర్డ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. గరిమా గృహం ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, విద్యాసంస్థల్లో ట్రాన్స్‌జెండర్ విద్యార్థులపై ఎలాంటి వివక్ష చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మానసిక ఆరోగ్య సేవలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు అర్హులైన వారికి గృహాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, ట్రాన్స్‌జెండర్ ధ్రువీకరణ పత్రాల మంజూరుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ట్రాన్స్‌జెండర్ల స్వయం సహాయక సంఘాల ఏర్పాటును వేగవంతం చేసి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏపీఎండిసిలో ముగ్గురాయి సరఫరాలో అధికారులతో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు




**ఓబులవారిపల్లి జూలై 16:** ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండిసి సంస్థ లో గతంలో ఓఎన్జిసి మరియు బల్క్ టెండర్ మిల్లులకు సరఫరా చేసిన ముగ్గురాయి పంపకాలలో అలాగే ఏపిఎండీసీలో ఉద్యోగాలు నియామకాలు విషయంలో ఏపీఎండిసి అధికారులతో గురువారం ఏపీఎండిసి కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. డి వో లు మరియు ఏ కంపెనీకి ఎంతెంత ముగ్గురాయిని సరఫరా చేశారు అలాగే బల్క్ టెండర్లు తక్కువ ధరలకే ఎలా టెండర్ వేశారు తదితర విషయాలను ప్రధాన అధికారి సిపిఓ ను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు, టెండర్లు విషయంలో పూర్తిగా హెడ్ ఆఫీస్ నుంచి ఉత్తర్వులు జారీ చేశారని వాటి నిబంధనల ప్రకారం ఎక్కడ టెండర్ల ప్రక్రియ పూర్తి జరిగినట్లు విచారణలో విజిలెన్స్ అధికారులకు విషయం తెలియజేశారు విచారణ పూర్తికాలేదని ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

# భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

**500 కుటుంబాలకు ఇంటి పట్టాలు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.**

**జిల్లా కలెక్టర్, అధికారులకు లబ్ధిదారుల సన్మానం..ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**




**కర్నూలు జూలై 16 :** దాదాపు శతాబ్ద కాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న భూ సమస్యకు తెరపడింది. కల్లూరు మండలం చింతల ముని నగర్ కు సంబంధించి సర్వే నంబర్ 448/ఏ3లో 8.10 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన 22–ఏ నిషేధిత జాబితా సమస్య పరిష్కారమవడంతో 500 కుటుంబాలకు ఇంటి పట్టాలకు మార్గం సుగమమైంది. చింతల ముని నగర్ లో 500 కుటుంబాలు తమ పూర్వీకుల కాలం నాటి నుండి వందేళ్ళ నుండి నివసిస్తూ ఉన్నారు. 1982 లో వీరికి పట్టాలు ఉన్నా, ఈ భూమి నిషేధిత జాబితాలో ఉండడంతో కొనడానికి, అమ్మడానికి వీలు లేకుండా పోయింది, ప్రస్తుతం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు ఈ సమస్య పరిష్కరించడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కలెక్టరేట్ కు వచ్చి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులను శాలువాలతో సన్మానించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఒకే సమస్యతో వందలాది కుటుంబాలు ఇబ్బంది పడుతున్నప్పుడు దానిని ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించడం మా బాధ్యత అని అన్నారు. జిల్లాలో ఇలాంటి మరో 20 ప్రధాన భూ సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. పట్టా భూములు, ఇనాం భూములు, ప్రభుత్వ భూములు, 22–ఏ నిషేధిత జాబితా వంటి అంశాల్లో ఉన్న లోపాలను సరిచేస్తూ భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. రీ–సర్వేలో పాస్ బుక్ లు జారీకి ముందే ఆన్లైన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో భూ రికార్డులను పూర్తిస్థాయిలో సరిచేసి ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా చేస్తున్నామని తెలిపారు. చాలా సందర్భాల్లో ప్రజలు దరఖాస్తు చేయకముందే సుమోటోగా రికార్డులను పరిశీలించి తప్పులను సవరించడం జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆర్డీవో సందీప్ కుమార్, తహసీల్దార్ ఆంజనేయులు, శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# నాస్కామ్ ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ




**కర్నూలు జూలై 16 :** ఆంధ్రప్రదేశ్ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నాస్కామ్ ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ సహకారంతో నిర్వహిస్తున్న "డిజిటల్లీ స్కిల్డ్ & ఇండస్ట్రీ రెడీ యూత్ మిషన్" కార్యక్రమం సంబంధించిన పోస్టర్ రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట బసవరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.విజయ కుమార్ నాయుడు, సెట్కూరు సీఈఓ డాక్టర్ కె.వేణుగోపాల్ మరియు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా యువత డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకొని, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకుని, పరిశ్రమలకు సిద్ధమైన ప్రతిభావంతులుగా ఎదగాలని, 17 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని లక్ష మంది యువతకు పూర్తిగా ఉచితంగా డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ అందించడంతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించి, పరిశ్రమల గుర్తింపు పొందిన సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రార్ విజయ కుమార్ నాయుడు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ప్రగతి మరియు సైబర్ సెక్యూరిటీ కోర్సులను నాస్కామ్ టెక్నాలజీస్ వారు ఆన్ లైన్ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు, ఇంజినీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు మరియు విశ్వవిద్యాలయాల ప్రిన్సిపాళ్లు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రతి కళాశాల ఒక ఫ్యాకల్టీ కోఆర్డినేటర్‌తో పాటు ఇద్దరు స్టూడెంట్ అంబాసిడర్లను వెంటనే నామినేట్ చేసి వివరాలను పంపించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ కోర్సులకు చాలా డిమాండ్ ఉన్నదని ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తున్న ఈ కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గురువులకు ఆఫ్ లైన్లో స్పెషల్ టెట్ నిర్వహించాలి

- మంత్రి లోకేష్‌కు ఫ్యాప్టో

**కడప జిల్లా శాఖ విజ్ఞప్తి**




**వేంపల్లె జూలై 16 :-** ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఆఫ్లైన్లో స్పెషల్ టెట్ నిర్వహించాలని ఫ్యాప్టో కడప జిల్లా శాఖ చైర్మన్ సంగమేశ్వర్ రెడ్డి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. ఈయన ఆధ్వర్యంలో ఫ్యాప్టో సంఘాల నేతలు బుధవారం రాత్రి ప్రొద్దుటూరులో మంత్రి లోకేష్ ను కలిసి ఈ మేరకు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. విద్యాహక్కు చట్టం మేరకు 25 నుంచి 30 సంవత్సరాల బోధన అనుభవం కలిగి ఉన్నప్పటికీ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు అందరూ ఉపాధ్యాయ ప్రతిభ పాటవ పరీక్ష (టెట్ )ఉత్తీర్ణులు కావాలి.. అని గౌరవ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో తమ నాయకత్వంలో మన విద్యాశాఖ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహిస్తామని మెమో విడుదల చేయడం హర్షనేయమన్నారు. మీ అనుభవానికి మించిన అర్హత లేదు ఉపాధ్యాయులుగా ఒక వైపు బోధన చేస్తూ మరొక వైపు పరీక్షకు సిద్ధం కావాలంటే చాలా ప్రయాసతో కూడుకున్నదని, 50 సంవత్సరాల వయసులో కుటుంబ సమస్యలు పాఠశాల నిర్వహణ, బాధ్యతలు బోధనా బాధ్యతలు మోస్తున్న ఉపాధ్యాయులు ఇప్పుడు కొండలాంటి టెట్ సిలబస్ ను చదువుకొని పరీక్షకు సిద్ధం కావడం ఎంతో కష్టంతో, ఒత్తిడితో కూడినదని సంగమేశ్వర్ రెడ్డి మంత్రితో అన్నారు. ఈ విషయమై మీరు ఉపాధ్యాయుల మీద దయవుంచి విద్యా హక్కు చట్టంలోని 23వ సెక్షన్ సబ్ సెక్షన్ (1) ని సవరించేలా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి చట్ట సవరణకు కృషి చేయాలని సంగమేశ్వర్ రెడ్డి వినయపూర్వకంగా మంత్రిని కోరారు. అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముంచుకొస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయుడు బోధించే సబ్జెక్టు వరకే స్పెషల్ టెట్ సిలబస్ ను నిర్ధారించవలసిందిగా 70 శాతం ఉపాధ్యాయులకు కంప్యూటర్ బేస్ టెస్ట్ (సీబీటీ ) పైన అవగాహన లేనందున ఆఫ్ లైన్ విధానంలో పరీక్ష నిర్వహించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల ఇబ్బందులను, వయోభారాన్ని, సాంకేతికపరంగా వారికి అవగాహన తక్కువగా ఉన్న అంశాన్ని, నార్మలైజేషన్ ప్రక్రియ కూడా ఆటంకంగా నిలిచే అవకాశం కూడా ఉన్నందున తమ అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని సముచిత నిర్ణయం తీసుకోవాలని సంగమేశ్వర్ రెడ్డి మంత్రి లోకేష్ కోరారు. అందరి అభీష్టం మేరకు సీటెట్ వలే ఆఫ్ లైన్ విధానంలోనే స్పెషల్ టెట్ నిర్వహించాలని, అందరికి సమానంగా ఉత్తీర్ణత అర్హత మార్కులు 40 శాతం గా ఉండేలా నిర్ణయం తీసుకోవాలని ఆయన మంత్రి నారా లోకేష్ కు ఫ్యాప్టో కడప జిల్లా శాఖ పక్షాన వినమ్రపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ ఏ ఒక్క ఉపాధ్యా యుడు ఈ విషయంలో ఇబ్బందులు పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పిఆర్సి అంశం ఇంకా కొంత సమయం పడుతుందని మంత్రి పేర్కొన్నారు.

# ఎస్.టి. కుటుంబానికి న్యాయం చేయాలనీ కలెక్టర్‌కు వినతి

**45 ఏళ్లుగా నివాసముంటున్న స్థలంలో ఇంటి నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలని విజ్ఞప్తి**



**కడప జూలై 16 :** కడప నగరానికి చెందిన ఎస్.టి.సామాజిక వర్గానికి చెందిన బుక్కే సామ్రాట్ నాయక్ కుటుంబం తమ స్థల వివాదంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. గత 45 ఏళ్లుగా తాము అదే ఇంటిలో నివాసం ఉంటున్నామని, 1990 నుంచి మున్సిపల్ ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు, నీటి పన్నులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. 2023లో తమ పేరిట స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వెల్లడించారు. ఇల్లు శిథిలావస్థకు చేరడంతో కొత్త ఇంటి నిర్మాణం కోసం కార్పొరేషన్ నుంచి భవన నిర్మాణ అనుమతి పొందినప్పటికీ, స్థలంపై మరో వ్యక్తి హక్కు పత్రాలు సమర్పించారని చెబుతూ అధికారులు నిర్మాణ పనులను నిలిపివేశారని ఆరోపించారు. ప్రత్యర్థులు సమర్పించిన డి–ఫారం పత్రంలో పలు తప్పులు, అవకతవకలు ఉన్నాయని గుర్తించి జిల్లా ఎస్పీ, జిల్లా రిజిస్ట్రార్, తహసీల్దార్, కమిషనర్‌లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను సమర్పించినప్పటికీ నిర్మాణానికి అనుమతి ఇవ్వడం లేదని, ఈ వ్యవహారంలో కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర తమతో అనుచితంగా ప్రవర్తించారని, లంచం డిమాండ్ చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అలాగే తమపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని బెదిరించారని కూడా పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, కార్పొరేషన్ అధికారులు మరియు అడిషనల్ కమిషనర్‌పై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు తమకు ఇంటి నిర్మాణానికి అవకాశం కల్పించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బుక్కే చంద్రమోహన్ నాయక్, బుక్కే కాంతమ్మ పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్- రూ.5లక్షలకు కెమిస్ట్రీ ప్రశ్నలు కొనుగోలు చేసిన కోచింగ్ సెంటర్ యజమాని

**న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీక్ కేసు దర్యా ప్తులో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) మరో కీలక విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన కోచింగ్ సెంటర్ యజమాని శివరాజ్ రఘునాథ్ మోటేగావ్‌కర్, పరీక్షకు ముందే కెమిస్ట్రీ ప్రశ్నలు సంపాదించేందుకు రూ.5 లక్షలు చెల్లించినట్లు ప్రత్యేక కోర్టుకు సీబీఐ తెలిపింది. ప్రశ్నాపత్రం లీక్ కుట్రలో మోటేగావ్?కర్ పాత్ర ఉందని, అతడిని బెయిల్? మంజూరు చేయవద్దని సీబీఐ కోరింది.రూ.5 లక్షలకు కెమిస్ట్రీ ప్రశ్నాపత్రందిల్లీ రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో దాఖలు చేసినఅఫిడవిట్‌లో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రశ్నాపత్రాల రూపకల్పన కమిటీలో సభ్యుడిగా ఉన్న పీవీ కులకర్ణి నుంచి కెమిస్ట్రీ ప్రశ్నలు సేకరించినట్లు ఆరోపించింది. రూ.5 లక్షలు చెల్లించి మోటేగావ్‌కర్ తన సహ నిందితులతో కలిసి కుట్రపూరితంగా పరీక్షకు ముందే ప్రశ్నలు తెప్పించుకున్నట్లు కోర్టులో పేర్కొంది. ఈ వ్యవహారంలో మోటేగావ్‌కర్ కీలక పాత్ర పోషించాడని సీబీఐ పేర్కొంది. మోటేగావ్‌కర్ కుమారుడు కులకర్ణి నిర్వహిస్తున్న




కెమిస్ట్రీ కోచింగ్ తరగతులకు హాజరవుతున్నట్లు తెలిపింది. ఆ తరగతుల్లోనే లీకైన ప్రశ్నలు అందించినట్లు ఆరోపించింది. అందిన ప్రశ్నల ను మోటేగావ్‌కర్ స్వయంగా చేతితో నోట్స్ రూపంలో రాసుకున్నట్లు పేర్కొంది. మొబైల్‌లో 132 చేతిరాత ప్రశ్నలుదర్యాప్తులో భాగంగా స్వాధీనం చేసుకున్న మోటేగావ్‌కర్ మొబైల్ ఫోన్‌లో 36 చిత్రాలు లభించినట్లు సీబీఐ వెల్లడించింది. వాటిలో ఐదు డూప్లికేట్ చిత్రాలు ఉండగా, మొత్తం 132 చేతిరాత కెమిస్ట్రీ ప్రశ్నలు ఉన్నట్లు తెలిపింది. వీటిలో 111 ప్రశ్నలు ఎన్‌టీఏ రూపొందించిన నీట్-యూజీ 2026 అసలు మాస్టర్ ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలతో సరిపోలినట్లు సీబీఐ పేర్కొంది. ఈ డిజిటల్ ఆధారాలు కేసులో కీలక సాక్ష్యాలుగా నిలుస్తాయని పేర్కొంది.పరీక్షకు 10 రోజుల ముందే ఫొటోలుమే 3న జరగాల్సిన నీట్ పరీక్షకు చాలా ముందుగానే, ఏప్రిల్ 23, 2026న మోటేగావ్‌కర్‌కు కెమిస్ట్రీ ప్రశ్నలు, వాటి సమాధానాలు అందినట్లు దర్యాప్తులో తేలిందని సీబీఐ తెలిపింది. లీకైన ప్రశ్నలు సమకూర్చేందుకు చెల్లించినట్లు ఆరోపిస్తున్న రూ.5 లక్షల నగదును సహ నిందితుడు మనోజ్ భగవాన్‌రావ్ షిరురే ఇచ్చిన సమాచారం ఆధారంగా స్వాధీనం చేసుకున్నట్లు కోర్టుకు తెలిపింది. అంతే కాకుండా మోటేగావ్‌కర్ విద్యార్థులకు తాను ఇచ్చిన ప్రశ్నలే అసలు నీట్ పరీక్షలో వస్తాయని చెబుతున్న వీడియో తమ వద్ద ఉన్నట్లు కోర్టుకు పేర్కొంది. ఈ వీడియో కూడా కేసులో ముఖ్యమైన సాక్ష్యంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది.13 మంది కస్టడీ పొడిగింపు ఇదిలా ఉండగా, ఈ కేసులో అరెస్టైన 13 మంది నిందితుల జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు జులై 24 వరకు పొడిగించింది. కస్టడీ పొడిగించిన వారిలో శివరాజ్ రఘునాథ్ మోటేగావ్‌కర్, తేజస్ హర్షద్ కుమార్ షా, దినేశ్ బివాల్, వికాస్ బివాల్, మంగీలాల్ బివాల్, యశ్ యాదవ్, ప్రహ్లాద్ కులకర్ణి, డాక్టర్ మనోజ్ షిరురే, ధనంజయ్ లోఖండే, శుభమ్ ఖైర్నార్, మనీషా వాఘ్‌మారే, మనీషా మండారే, మనీషా సంజయ్ హవల్దార్ ఉన్నారు. వారిని జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. నిందితుల జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించాలని సీబీఐ కోర్టును కోరింది. కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని, ఈ వ్యవహారంలో మరికొంత మందిని అరెస్టు చేసే అవకాశం ఉందని కూడా కోర్టుకు వెల్లడించింది. మే 3న నిర్వహించిన నీట్-యూజీ 2026 పరీక్షపై ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలు వెల్లువెత్తడంతో మే 12న ఎన్‌టీఏ పరీక్షను రద్దు చేసింది. అనంతరం జూన్ 21న దేశవ్యాప్తంగా మళ్లీ రీ-ఎగ్జామినేషన్ నిర్వహించింది. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.

## ప్రియాంక గాంధీ సహాయకుడిగా నమ్మించి.. రూ.3 కోట్లు కాజేసేందుకు వ్యక్తి యత్నం

**తిరువనంతపురం:** కాంగ్రెస్ కీలక నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా వ్యక్తిగత కార్యదర్శిగా నమ్మించేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. కేరళ ఎమ్మెల్యేలు, ఎంపీల నుంచి రూ.3 కోట్లు కాజేసేందుకు ప్రయత్నించాడు. వారి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తున్నారు. ప్రియాంక గాంధీ ఢిల్లీ కార్యాలయంలో ఆమె వ్యక్తిగత కార్యదర్శి డీఎస్ రాజ్‌కుమార్‌గా నమ్మిం చేందుకు ఒక వ్యక్తి ప్రయత్నిం చాడు. జూలై 6న కేరళలోని ఏలత్తూర్ ఎమ్మెల్యే కె. విద్యా బాలకృష్ణన్‌కు వాట్సాప్ కాల్ చేశాడు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని తెలిపాడు. రూ.3 కోట్లు ఇస్తే ఆమెకు మంత్రి పదవి ఇప్పించేలా చూస్తానని ఆశ కల్పించాడు. కోజికోడ్‌కు చెందిన మరో ఎంపీ ఆమె పేరును సూచించినట్లు అతడు చెప్పాడు. కాగా, అనుమానం రావడంతో ఎమ్మెల్యే విద్యా బాలకృష్ణన్ ఆ ఎంపీతో పాటు ప్రియాంక గాంధీ కార్యాలయాన్ని సంప్రదించారు. తనకు కాల్ చేసిన వ్యక్తి రాజ్‌కుమార్‌గా నమ్మించి డబ్బు కాజేసేందుకు ప్రయత్నించినట్లు నిర్ధారించుకున్నారు. దీంతో ఆ ఎమ్మెల్యే ఫిర్యాదుతో కోజికోడ్ సైబర్ పోలీసులు కేసు నమోదు చేశారు.మరోవైపు కేరళ ఎంపీలు షఫీ పరంబిల్, డీన్ కురియకోస్‌తో పాటు పలు



కాంగ్రెస్ నేతలను ఆ వ్యక్తి సంప్రదించినట్లు బయటపడింది. ఈ నేపథ్యంలో ప్రియాంక గాంధీ వాద్రా ఢిల్లీ కార్యాలయ కార్యదర్శి రాజ్‌కుమార్ దీనిపై స్పందించారు. కేరళ రాష్ట్ర పోలీస్ చీఫ్, వయనాడ్ ఎస్పీకి ఆయన ఫిర్యాదు చేశారు. ఒక వ్యక్తి తన గుర్తింపు, ప్రియాంక గాంధీ వాద్రా కార్యాలయం పేరు దుర్వినియోగం చేస్తున్నాడని, డబ్బు డిమాండ్ చేసి ప్రజాప్రతినిధులను మోసగించేందుకు ఆ వ్యక్తి ప్రయత్నించినట్లు ఆరోపించారు. ఈ నేపథ్యంలో బుధవారం వయనాడ్‌లో కూడా కేసు నమోదైంది..అయితే ఢిల్లీ నుంచి వాట్సాప్ కాల్ చేసిన ఆ వ్యక్తి ఉపయోగించిన ఫోన్ నంబర్ ఆధారంగా ఒక అనుమానితుడ్ని గుర్తించినట్లు కేరళ పోలీస్ అధికారి తెలిపారు.

## మయన్మార్ తీరంలో రెండు శరణార్థి పడవలు బోల్తా.. 500 మంది మృతి..!

**మయన్మార్:** ప్రాణాలకు రక్షణ, మెరుగైన జీవన పరిస్థితుల కోసం శరణార్థులు ప్రమాదకర స్థితిలో సముద్ర ప్రయాణాలు చేస్తున్నారు. ఈ క్రమంలో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నా రు. ఇటీవల శరణార్థులతో వెళ్లిన రెండు పడవ లు మయన్మార్ తీరం లో బోల్తాపడి ఉండవ చ్చని ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు తెలిపాయి. ఆ పడవల్లో మొత్తం 500 మంది ఉన్నారని, వారంతా మరణించి ఉండవచ్చని పేర్కొన్నాయి. ప్రాథమిక సమాచారం ఆధారంగా ఈ రెండు పడవలు జూన్ చివరలో మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రం నుంచి బయలుదేరాయని, వాటిలో ఎక్కువ మంది రోహింగ్యా జాతికి చెందిన ప్రయాణికులేనని అంతర్జాతీయ వలస సంస్థ, ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. బంగ్లాదేశ్‌లోని శరణార్థి శిబిరాల నుంచి వచ్చిన కొందరూ ఆ పడవల్లో ఉన్నట్టు సమాచారం. ఈ ఘటనల్లో 500 మందికిపైగా మృతి చెందినట్టు భావిస్తున్నామని పేర్కొన్నాయి. అయితే ఈ ఘటనలు, మృతుల సంఖ్యపై ఇంకా అధికారికంగా ధ్రువీకరణ రాలేదని,



అయినా భారీగా ప్రాణనష్టం జరిగి ఉండవ చ్చన్న అంశంపై యూఎన్‌హెచ్‌సీఆర్, ఐఓఎమ్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నాయని సంయుక్త ప్రకటనలో ఆ సంస్థలు పేర్కొన్నాయి. 2025లో అండమాన్ సముద్రం, బంగాళాఖాతంలో దాదాపు 900 మంది రోహింగ్యా శరణార్థులు అదృశ్యమయ్యారు లేదా ప్రాణాలు కోల్పోయా రని ఐక్యరాజ్యసమితి తెలిపింది. దాంతో ఈ సముద్ర మార్గం ప్రపంచంలోనే వలసదారులు, శరణార్థులకు అత్యంత ప్రమాదకర మార్గంగా మారిందని ఐక్యరాజ్యసమితి తెలిపింది.

# దీక్ష విరమించేది లేదు- జులై 20న 'చలో సంసద్'కు రండి

**న్యూ ఢిల్లీ :** తన నిరవధిక నిరాహార దీక్షను విరమించా లంటూ రాజకీయ నాయకులు, మద్దతుదారులు చేస్తున్న విజ్ఞప్తులను ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్ తిరస్కరించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకుండానే దీక్షను విరమిస్తే అది తప్పు సంకేతాన్ని పంపినట్లవు తుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ జవాబుదా రీతనం ఉండాల్సిందేనని, అందుకే తాను వెనక్కి తగ్గబోనని చెప్పారు. 'తప్పుడు సందేశం అవుతుంది'తన నిరాహార దీక్ష 18వ రోజుకు చేరుకున్న సందర్భంగా విడు దల చేసిన వీడియో సందేశంలో వాంగ్‌చుక్ ఈ వ్యాఖ్యలు చేశారు. "నేను ఇప్పుడు ఆహారం తీసుకుంటే ప్రభుత్వానికి ఎలాంటి సందేశం వెళ్తుంది? నిరసనకారులు కొంతకాలం కూర్చుని చివరికి వెళ్లిపోతారనే భావన బలపడు తుంది. అలా జరగకూడదు. అందుకే ప్రభుత్వం స్పందించే వరకు నా దీక్ష కొనసాగుతుంది" అని తెలిపారు. ఇటీవల తన దీక్ష విరమించాలని కోరుతూ వేల సంఖ్యలో సందేశాలు వచ్చాయని, పలువురు సీనియర్ రాజకీయ నాయకులు స్వయంగా వచ్చి ఆరోగ్యం గురించి ఆందోళన వ్యక్తం చేశారని వాంగ్‌చుక్ చెప్పారు. కొందరు తనతో బలవంతంగా ఆహారం తీసుకునేలా ఆదేశాలు



ఇవ్వాలని కోర్టును కూడా ఆశ్రయించినట్లు వెల్లడించారు. అయితే, ఈ విజ్ఞప్తులన్నింటినీ గౌరవించినప్పటికీ, తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. ఆరోగ్య పరిస్థితిపై వస్తున్న ఆందోళనలపై కూడా ఆయన స్పందించారు. ఇప్పటివరకు నిర్వహించిన వైద్య పరీక్షల్లో ప్రాణాపాయం కలిగించే పరిస్థితి ఏదీ లేదని వైద్యులు చెప్పారని వివరించారు."18 రోజుల నిరాహార దీక్ష తర్వాత కూడా నా వైద్య పరీక్షల ఫలితాలు సాధారణంగానే ఉన్నాయి. ఈసీజీ కూడా చేశారు. అది కూడా ఆందోళనకరంగా లేదు. నాకు కొంత నీరసం ఉంది. కండరాలు బలహీనపడుతున్నాయి. అయినప్పటికీ గుండె, ఇతర అంతర్గత అవయవాలు సక్రమంగానే పనిచేస్తున్నాయి. ఇంకా కొంతకాలం దీక్ష కొనసాగించే శక్తి నాకుంది."- సోనమ్ వాంగ్‌చుక్'చలో సంసద్'కు పిలుపుతన దీక్ష ప్రజలు ఉద్యమాన్ని బలోపేతం పిలుపుని చ్చారు. జూలై 20న నిర్వహించనున్న 'చలో సంసద్' కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి ప్రజల అభిప్రాయాన్ని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)లో పేర్కొన్న అనుభవపూర్వ క విద్య స్ఫూర్తితో జూలై 20ను "అనుభ వపూర్వక ప్రజాస్వామ్య దినం"గా పాటించాలని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు రాజకీయ శాస్త్రం, ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తాయో ప్రత్యక్షంగా చూసి నేర్చుకునే అవకాశంగా దీన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.మిస్డ్ కాల్ ద్వారా నమోదుఅలాగే 'చలో సంసద్'లో పాల్గొనదలిచిన వారు ప్రచార వెబ్‌సైట్ లేదా మిస్డ్ కాల్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. "జూలై 20న వేలాదిగా రండి. ఈ సమస్యను ప్రజల తరఫున పార్లమెంట్ ముందుంచుదాం. అప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ తన బాధ్యతను నిర్వర్తించే అవకాశం ఉంటుంది" అని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. అయితే ఈ నివరధిక నిరహారదీక్ష 17వ రోజున సోనమ్ ఆరోగ్యం మరింత క్షీణించింది. రెండు రోజుల్లో చనిపోయే ప్రమాదం ఉందని, వెంటనే జోక్యం చేసుకుని ఆయనను రక్షించాలంటూ దిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు, సోనమ్ వాంగ్?చుక్ ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో కేంద్రం, దిల్లీ ప్రభుత్వం తమ వైఖరిని తెలియజేయాలని నోటీసులు జారీ చేసింది. కేసును గురువారం మరోసారి విచారించనున్న ట్లు వెల్లడించింది. కాగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ 'కాక్రోచ్ జనతా పార్టీ' జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టింది. నీట్ పరీక్షలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై బాధ్యత వహిస్తూ మంత్రి పదవి నుంచి తప్పుకోవాలని ఆ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఇదే అంశంపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యే రోజైన జూలై 20న 'చలో సంసద్' ర్యాలీ నిర్వహించాలని కూడా పిలుపునిచ్చింది.

## హార్మూజ్ గుండా వెళ్లే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదు'

**హార్మూజ్ :** అమెరికా- ఇరాన్ యుద్ధం తీవ్రమైన వేళ హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకల విషయంలో భారత ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీచేసింది. హార్మూజ్ గుండా రాకపోకలు సాగించే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదని సముద్రయాన నియంత్రణ సంస్థ(డీజీఎంఏ) స్పష్టంచేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవర కు ఈ ఆదేశాలను అమలు చేయాలని నౌకల యజమానులు, నిర్వాహకులు, రిక్రూట్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్స్ సంస్థలకు నిర్దేశించింది.గల్ఫ్ ప్రాంతంలో భద్రతా పరిస్థితులు దిగజారుతున్న వేళ భారతీయ నావికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీజీఎంఏ వివరించింది. పర్షియన్ గల్ఫ్, హార్మూజ్ జలసంధితో పాటు పరిసర ప్రాంత జలాల్లో నిఘాను పెంచాలనీ నావిగేషనల్ హెచ్చరికలు, భద్రతాసలహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఐఎస్‌పీఎస్ కోడ్‌ను కఠినంగా అమలు చేయా



లని సూచించింది. నౌకాయానానికి సంబం ధించిన అంతర్జాతీయ నియామవళిని కచ్చితం గా పాటించాలని పేర్కొంది. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన వివరాలను షేర్ చేసింది. గల్ఫ్ ప్రాంతంలో మారుతున్న పరిస్థితులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, భారత నావికుల భద్రతకు కట్టుబడి ఉన్నామని తెలిపింది.ఆ నౌకలు నేవిగేషన్ హెచ్చరికలను పట్టించు కోలేదాకాగా అమెరికా- ఇరాన్ యుద్ధం తీవ్రవ ంవుతున్న నేపథ్యం లో ఘర్షణలతో కూడిన హార్మూజ్ జలసంధిలో అనేక వాణిజ్య నౌకలు దాడులకు గురవుతున్నాయి. తాజాగా యూ ఏఈ నౌకలపై ఇరాన్ చేసిన దాడు ల్లో ఇద్దరు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఆ రెండు నౌకలు నేవిగేషన్? హెచ్చరికలను విస్మరించినట్లు సమాచారం. అలాగే, ఇటీవల ఒమన్ తీరంలో జీఎఫ్?ఎస్? గెలాక్సీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్? దాడి చేసింది. ఆ దాడిలో ఒక భారతీయుడు గల్లంతయ్యాడు. తాజాగా అతడు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గల్లంతైన అనంతరం అతడిని కాపాడేందుకు చర్యలు చేపట్టినా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది.మరోవైపు, భారతీయులు మృతి చెందడం పట్ల భారత్? తీవ్రంగా స్పందించింది. దాడులను ఖండిస్తూ, ఇరాన్? ఉప దౌత్యవేత్తకు సమన్లు జారీచేసింది. అలాగే, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసింది. అంత ర్జాతీయ చట్టాలకు అనుగుణంగా హార్మూజ్‌లో స్వేచ్ఛాయుత నౌకాయానాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పేర్కొంది.వైద్య సహాయం అందక భారత నావికుడు మృతికొద్దిరోజుల క్రితం కూడా ఒమన్ తీరంలో వైద్యం అందక భారత నావికుడు మృతి చెందాడు. ఒమన్ తీరంలోని 'ఎంటీ సెలెస్టియల్' నౌకలో సెకండ్ ఆఫీసర్ నిశాంత్ అనారోగ్యానికి గురయ్యాడు. అయితే, ఇరాన్ దాడులు చేస్తుండటంతో సకాలంలో అతడికి వైద్య సాయం అందలేదు. ఈ నేపథ్యంలో నిశాంత్ మరణించినట్లు ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. మృతదేహానికి సరైన సంరక్షణ లేకుండా నౌకలోనే ఉన్నట్లు తెలిపింది. కాగా, మృతుడు చెందిన వ్యక్తిగా అధికారులు గుర్తించారు.

## అవినీతికి పాల్పడితే రెండో ఛాన్స్ ఉండదు

**తమిళనాడు:** ముఖ్యమంత్రి సీ జోసెఫ్ విజయ్ అవినీతిపై తన మంత్రులకు, ప్రభుత్వ యం త్రాంగానికి గట్టి హెచ్చరిక చేశారు. తన ప్రభు త్వంలో అవినీతి, లంచాలు, అధికార దుర్వి నియోగానికి పాల్పడిన వారికి ఎలాంటి రెండో అవకాశం ఉండదని గురువారం ఓ ప్రకటనలో స్పష్టంచేశారు. ప్రజలకు పారదర్శక, జవా బుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ అవినీతిపై జీరో టోలరెన్స్ విధానాన్ని మరోసారి ప్రకటిం చారు.ఇటీవల అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న తన పార్టీ చెంగల్పట్టు ఈస్ట్ జిల్లా సంయుక్త కార్యదర్శి వీరసామిని విజయ్ పార్టీ నుంచి బహిష్కరించడం సంచలనంగా మారింది. సోషల్ మీడియాలో లంచం తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చిన వీడియో వైరల్ కావడంతో. రాజకీయ విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వంతోపాటు అన్ని పదవుల నుంచి ఆయనను తొలగించారు. అనంతరం పోలీసులు కూడా ఆయనను అరెస్ట్



చేశారు. అయితే వీరసామి మాత్రం ఇదంతా ప్రతిపక్షాల కుట్ర అని ఆరోపిస్తున్నాడు.ఈ వ్యవహారంపై ప్రస్తుతం పోలీస్ విచారణ జరుగుతోంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచే పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తున్న విజయ్. అవినీతిపై రాజీపడబోమనే సంకేతాన్ని వరుస చర్యల ద్వారా ఇస్తున్నారు. ప్రజల సహ కారంతోనే అవినీతిని పూర్తిగా నిర్మూలిం చగలమని ఆయన పదేపదే చెబుతున్నారు. ఈ క్రమంలో మొన్న కరూర్‌లో ఇటీవల నిర్వహిం చిన ప్రజాసభలో మాట్లాడుతూ.. తన ప్రభుత్వ ంలో అవినీతి, లంచాలు, అధికార దుర్విని యోగానికి తావుండబోదని తేల్చిచెప్పారు.

## అమెరికా వద్దు, చైనానే ముద్దు అంటున్న ప్రపంచ దేశాలు



**అమెరికా:** భూతల స్వర్గంగా పిలువడే అమెరికాను ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. స్వేచ్ఛా, స్వాతంత్రాలకు పెట్టింది పేరైనా అమెరికాను సందర్శించాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. లేటెస్ట్ టెక్నాలజీ, స్వేచ్ఛాయుతమైన జీవనం వంటి పలు కీలక అంశాల్లో ముందుండే యూఎస్‌ని మెజార్టీ ప్రజలు ఇష్టపడుతుంటారు.కానీ, పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. అమెరికా కంటే చైనానేఎక్కువ మంది ఇష్టపడున్నారని ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో తేలడం ఆశ్చర్యానికి గురి చేసింది. అంతేకాదు ప్రపంచంలో సూపర్ పోలీస్‌గా వెలుగొందుతూ పెద్దన్న పాత్ర పోషిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కంటే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కే ఎక్కువ ప్రజాధరణ లభించడం మరో విశేషం.వివరాల్లోకి వెళ్తే..ప్యూ రీసెర్చ్ సెంటర్ ఇటీవల కొత్తగా నిర్వహించిన తాజా గ్లోబల్ సర్వేలో అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కంటే, చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది అభిమానాన్ని () పొందినట్లు వెల్లడైంది. అమెరికా కేంద్రంగా పనిచేసే ఈ నిష్పక్షపాత సంస్థ వెల్లడించిన ఫలితాల ప్రకారం..36 దేశాల్లో సర్వే చేపట్టగా 25 దేశాల్లోని ప్రజలు అమెరికా కంటే చైనాను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అలాగే 22 దేశాలలో షి జిన్‌పింగ్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కంటే ఎక్కువ ప్రజాదరణ ఉందని తేలింది.

## తెరపైకి మళ్లీ డీలిమిటేషన్ బిల్లులు! మారిన రాజకీయ సమీకరణాలు

**న్యూ ఢిల్లీ :** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మళ్లీ రాజకీయంగా ఆసక్తిని రేపుతున్నాయి. బడ్జెట్ సమావేశాల్లో సంఖ్యా బలం చాలక ఆమోదానికి నోచుకోని రాజ్యాంగ సవరణ బిల్లులను జులై 20 నుంచి జరిగే వర్షాకాల సమావేశాల్లో గట్టెక్కించేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన మహిళా రిజర్వేషన్ల బిల్లులను మళ్లీ తెరపైకి తెచ్చే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఏప్రిల్‌లో ఆమోదం పొందని బిల్లులు మరి ఇప్పుడు ఎలా ఆమోదం పొందుతాయి? మూడు నెలల్లో ఉభయ సభల్లో మారిన పార్టీ బలాబలాలు ఎన్డీయేకు ఏ మేరకు కలిసి వస్తాయి? ఇప్పుడు తెలుసుకుందాం.సంఖ్యా బలం సరిపోక ఆమోదం పొందలేకపోయిన బ్లిపార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 20నుంచి జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఒకే దేశం, ఒకే ఎన్నికల ప్రతిపాదన కింద నియోజకవర్గాల పునర్విభజనకు చట్ట సవరణ బిల్లును ఎన్డీయే సర్కార్ మళ్లీ తెరపైకి తెస్తుందని సమాచారం. మహిళా రిజర్వేషన్లతో ముడిపెట్టి లోక్‌సభ,



రాష్ట్రాల అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ఏప్రిల్‌లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు అధికార కూటమి సంఖ్యా బలం సరిపోక ఆమోదం పొందలేకపోయింది. సాధారణ చట్టాల మాదిరిగా రాజ్యాంగ సవరణ బిల్లులను సాధారణ మెజారిటీతో ఆమోదించడం సాధ్యంకాదు. వీటికి ప్రత్యేక మెజారిటీ అవసరం. అందుకే ప్రతి ఎంపీ, ప్రతి ఖాళీ స్థానం, మారుతున్న ప్రతి రాజకీయ సమీకరణం చాలా కీలకం. రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటులోని ఉభయ సభలలోనూ రెండు అడ్డంకులను అధిగమించాలి. బిల్లు ఆమోదానికి సభలోని మొత్తం సభ్యుల సంఖ్యలో సగానికిపైగా మద్దతు ఉండాలి. అలాగే ఓటింగ్‌లో పాల్గొన్న సభ్యులలో కనీసం మూడింట రెండు వంతుల మంది మద్దతు ఇవ్వాలి. కచ్చితంగా ఇదే విషయంలో ఏప్రిల్ నెలలో బిల్లు ఆమోదింపచేయడంలో ఎన్డీయే సర్కార్ విఫలమైంది.బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లుఏప్రిల్‌లో నియోజక వర్గాల పునర్విభజన, లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల స్థానాల పెంపు తద్వారా మహిళా రిజర్వేషన్ల అమలు కోసం తెచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. అనుకూలంగా ఎక్కువ ఓట్లు వచ్చిన బిల్లు ఆమోదానికి మరో 54 ఓట్లు తక్కువయ్యాయి. మొత్తం 528 మంది ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొనగా మూడింట రెండు వంతుల మార్కు 352గా ఉంది. ఫలితంగా ఆ బిల్లును కేంద్రం ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. దేశ రాజకీయాల్లో వచ్చిన అనూహ్య మార్పులతో మూడు నెలల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు కేంద్రం సమాయాత్తమవుతోందని సమాచారం. గత మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగకపోయినప్పటికీ పార్టీ ఫిరాయింపులు, చీలికలు, మారుతున్న కూటములు, పార్లమెం టులో ఖాళీలతో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. ఈ పరిణామాలు ఎన్డీయేను బలోపేతం చేయగా, ప్రతిపక్షాల బలాన్ని క్రమంగా తగ్గించాయి..

# పూరీ జగన్నాథుని ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలి



**అమరావతి, జులై 16 :** పూరీ జగన్నాథుని ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పవిత్రమైన జగన్నాథ రథయాత్ర సందర్భంగా.. జగన్నాథస్వామి, బలభద్రస్వామి, సుభద్రాదేవిలకు భక్తిపూర్వకంగా నమస్కరి స్తున్నానని పేర్కొన్నారు. రథయాత్ర అనేది విశ్వాసం, భక్తి, దేవునికి, భక్తులకు మధ్య ఉన్న శాశ్వత అనుబంధానికి సంబంధించిన ఓ దివ్యమైన వేడుక అని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పోస్టు పెట్టారు. పవిత్ర రథాలు ముందుకు సాగుతుండగా, జగన్నాథస్వామి ఆశీస్సులు ప్రతి హృదయానికి శాంతిని, ప్రతి కుటుంబానికి బలాన్ని, ప్రతి జీవితానికి ఆశను ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆ స్వామి మనల్ని ధర్మమార్గంలో నడిపించి, మన ఇళ్లను సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో నింపాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. అలాగే వినమ్రత, భక్తితో సమాజానికి సేవ చేసే జ్ఞానాన్ని, ధైర్యాన్ని మనకు ప్రసాదించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ శుభదినాన, జగన్నాథస్వామి దివ్య అనుగ్రహం మన జీవితాల్లో వెలుగులు నింపి, శాంతి, ఐక్యత, బలంతో కూడిన భవిష్యత్తు వైపు మనల్ని నడిపించాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

# బీజేపీ నేతల పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్ర - కేంద్ర నిధుల సాధనే లక్ష్యంగా పర్యటన

**రాజమహేంద్రవరం:** బీజేపీ నేతల పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్ర ప్రారంభమైయ్యింది. ప్రాజెక్టు నిర్మాణ స్థితిగతులు, పర్యాటక విభాగం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తీసుకురావడమే ధ్యేయంగా రాష్ట్ర బీజేపీ నేతలు రాజమహేంద్రవరం నుంచి పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్ర చేపట్టారు. రాజమహేంద్రవరం నుంచి ప్రారం భమైన ఈ యాత్ర తొర్రేడు-సీతానగరం-పురుషోత్తపట్నం మీదుగా ప్రాజెక్టు వైపు సాగుతోంది. వెయ్యి మందితో కూడిన కమల దళం కార్లతో పోలవరం ప్రాజెక్టు వద్దకు ర్యాలీగా వెళ్తున్నారు. ఈ భారీ ర్యాలీని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి జెండా ఊపి ప్రారంభించారు. యాత్రలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ సర్కారు పోలవరం ప్రాజెక్టును తీవ్ర నిర్లక్ష్యం చేస్తే సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన ప్రధాని మోదీ సత్వరం పూర్తి చేసేందుకు పూర్తి సహకారం



అందిస్తున్నారని అన్నారు. త్వరలో పోలవరం కుడి కాలువకు నీరు సైతం విడుదల చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. "పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి కేంద్రం నిధులు, ముంపు మండలాలను ఏపీలో కలుపుతూ ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరిట ప్రాజెక్టును నిర్వీర్యం చేసింది. సీఎం చంద్రబాబు ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు 80 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. పోలవరం కుడికాల్వ ద్వారా త్వరలో నీటి విడుదలకు ఏర్పాట్లు. ప్రాజెక్టు అభివృద్ధిని పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకే బీజేపీ నేతల పర్యటన. భవిష్యత్తులో పోలవరం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేలా చర్యలు" - మాధవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం: పోలవరం ప్రాజెక్టు కోసం కేంద్రం నిధులిస్తే గత సర్కారు వినియోగించకుండా, పక్కదారి పట్టించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వ రాకతో ప్రాజెక్టు వేగంగా పూర్తవుతుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తైతే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. అవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ "పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది ప్రధాని మోదీనే. పూర్తి కేంద్ర నిధులతో నిర్మించేలా ప్రధాని చర్యలు తీసుకున్నారు. ప్రాజెక్టు కోసం ఇప్పటికే కేంద్రం రూ.20,750 కోట్లు ఖర్చు చేసింది. ప్రాజెక్టు నిర్మాణానికి ఇంకా ఎన్ని నిధులైనా కేంద్రం మంజూరు చేస్తుంది. పోలవరం ప్రాజెక్టును గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. కేంద్రం మంజూరు చేసిన నిధులను కూడా ఖర్చు చేయకుండా నిర్వీర్యం చేసింది. సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. రాయలసీమ వాసుల ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నా

# 'రాష్ట్రపతి ఉత్తర్వులు-2025' అమలుకు శ్రీకారం - ఇక స్థానికులకే 95 శాతం ఉద్యోగాలు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, క్యాడర్ల వర్గీకరణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ప్రత్యక్ష నియామకాల నియంత్రణ, స్థానిక క్యాడర్ల వ్యవస్థీకరణ కోసం రూపొందించిన 'రాష్ట్రపతి ఉత్తర్వులు-2025' అమలుకు శ్రీకారం చుట్టింది. పలు శాఖల్లోని పోస్టులను జిల్లా, జోనల్, మల్టీ జోనల్ క్యాడర్లుగా వర్గీకరిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 1975 నాటి పాత ఉత్తర్వుల స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన కొత్త నిబంధనల ఆధారంగా ఈ క్యాడర్ విభజన చేపట్టారు. కొత్త జోన్లు, స్థానికులకే పెద్దపీట : కొత్త రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో ఆరు జోన్లు, రెండు మల్టీ జోన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అన్ని శాఖల్లోనూ ఈ క్యాడంర్లను వ్యవస్థీకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయా శాఖలు ఇచ్చిన జాబితాలకు అనుగుణంగా సీఎస్ ఉత్తర్వులు ఇచ్చారు. కొత్త నిబంధనల ప్రకారం ప్రత్యక్ష నియామకాల్లో స్థానిక అభ్యర్థులకు ఏకంగా 95 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది. మిగతా 5 శాతం పోస్టులను మాత్రమే స్థానికేతర (ఓపెన్) కోటా కింద భర్తీ చేస్తారు. నియామకాలు, పదోన్నతులు, సీనియారిటీ, బదిలీలకు జిల్లా, జోన్, మల్టీ జోన్లను




వేర్వేరు స్వతంత్ర యూనిట్లుగా పరిగణిస్తారు. ఉదాహరణకు, గిరిజన సంక్షేమ శాఖలో ప్రధానోపాధ్యాయులను గ్రేడ్-2 జోనల్ క్యాడర్‌గా నిర్ణయించారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టును మాత్రం అన్ని శాఖల్లోనూ జిల్లా క్యాడర్ పోస్టుగా పేర్కొన్నారు. ఆ మినహాయింపులు, ఆంక్షలు : కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రం ఈ స్థానిక క్యాడర్ వర్గీకరణ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఏపీ సచివాలయం, విభాగాధిపతుల (హెచ్‌ఓడీ) కార్యాలయాలు, ప్రత్యేక కార్యాలయాలు, రాష్ట్రస్థాయి సంస్థలు, రాజధాని ప్రాంత పరిధిలోని పోలీసు కమిషనరేట్ పోస్టులకు ఇది వర్తించదు. ఈ క్యాడర్ల వారీగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ పూర్తిగా ముగిసే వరకు రాష్ట్రంలో ఆంక్షలు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలో కొత్త పోస్టుల సృష్టి, పోస్టుల ఉన్నతీకరణ, ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతులు, బదిలీలు, డిప్యుటేషన్లపై ప్రభుత్వం పూర్తి నిషేధం విధించింది. కొత్త జిల్లాలకు కేటాయింపులు ఇలా : క్యాడర్ విభజన పూర్తయిన తర్వాత సిబ్బందిని కొత్త, పాత జిల్లాల మధ్య కేటాయిస్తారు. కొత్తగా ప్రకటించిన మార్కాపురం, పోలవరం జిల్లాలు ఇంకా రాష్ట్రపతి ఉత్తర్వుల షెడ్యూల్‌లో చేరలేదు. అధికారికంగా చేర్చేవరకు ఆ జిల్లాలకు కూడా పోస్టులను తాత్కాలికంగా కేటాయిస్తారు. ఆయా శాఖలకు మంజూరైన మొత్తం పోస్టులను 'క్యాడర్ స్ట్రెంత్'గా పరిగణిస్తారు. ప్రస్తుత ఖాళీలను మినహాయించి, మిగతా వారిని వర్కింగ్ క్యాడర్‌గా గుర్తిస్తారు. డిప్యుటేషన్, సెలవు, శిక్షణ, సస్పెన్షన్‌లో ఉన్న వారిని కూడా పని చేస్తున్న ఉద్యోగులుగానే పరిగణిస్తారు. ఉద్యోగుల సీనియారిటీ జాబితాలను రూపొందించి, కొత్త జిల్లాలకు వారి నుంచి ఐచ్ఛికాలు తీసుకుంటారు. కమిటీల ఏర్పాటు : ఉద్యోగులను పాత, కొత్త జిల్లాల మధ్య పారదర్శకంగా కేటాయించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఉమ్మడి జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా ఉంటారు. కొత్త జిల్లా కలెక్టర్ కో-ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఆయా విభాగాల ఉమ్మడి జిల్లా అధికారి కన్వీనర్‌గా, కొత్త జిల్లా అధికారి కో-కన్వీనర్‌గా, కొత్త, పాత జిల్లాల రెవెన్యూ అధికారులు సభ్యులుగా ఉంటారు. ఆయా విభాగాధిపతులు ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. జోన్ పరిధిలోని ఉమ్మడి, కొత్త జిల్లాలకు చెందిన జిల్లా స్థాయి శాఖాధిపతులు సభ్యులుగా ఉంటారు. విభాగాధిపతి నామినేట్ చేసిన జోనల్ హెడ్ గానీ, సంబంధిత విభాగం అధికారి గానీ కన్వీనర్‌గా బాధ్యతలు చూస్తారు. రాష్ట్ర సచివాలయం పరిధిలో ప్రభుత్వ కార్యదర్శి ఛైర్మన్‌గా ఉంటారు. కార్యదర్శి నామినేట్ చేసిన అధికారి సభ్యుడిగా, విభాగాధిపతి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కీలక గడువులు : కొత్త, పాత జిల్లాల మధ్య ఉద్యోగుల విభజన ప్రక్రియను ఆగస్టు 5 లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విభజన పూర్తయిన తర్వాత స్పౌజ్ (భార్యాభర్తల) కేటగిరికి సంబంధించి బదిలీల దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ ఆగస్టు 12 లోపు పరిష్కరించేలా ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది.

# లక్షలాది మంది ఉపాధి దెబ్బతీసేందుకే జగన్ కుట్రలు



**అమరావతి, జులై 16:** ఆక్వా రంగంపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. జగన్ ఆక్వా రంగాన్ని పూర్తిగా నాశనం చేయాలని కోరుకుంటున్నారని, తద్వారా ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయాలన్నదే ఆయన ప్రధాన ఉద్దేశమని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లు ఎప్పటికప్పుడు మారుతూ దేశీయ మార్కెట్‌పై చూపే గణనీయమైన ప్రభావాన్ని అర్థం చేసుకోవడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని యనమల ఎద్దేవా చేశారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు సమగ్ర ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీసి.. ఆంధ్రప్రదేశ్‌ను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన ఘనత జగన్‌దేనని యనమల దుయ్యబట్టారు. నాడు అధికారంలో ఉన్న సమయంలో ఆక్వా రంగానికి ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు, రాయితీలను తొలగించడం ద్వారా ఈ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అంతర్జాతీయ, దేశీయ మార్కెట్లు వృద్ధి చెందుతున్నప్పటికీ రాష్ట్రంలో ఆక్వా రంగం ఎందుకు భారీగా క్షీణించిందో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి అడ్డంకిగా మా రకుండా, బాధ్యతాయుతమైన రాజకీయ నాయకుడిగా వ్యవహరించాలని యనమల హితవు పలికారు.

# పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన గవర్నర్ నజీర్

**హైదరాబాద్, జులై 16 :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భుజం నొప్పితో కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో కుడి భుజానికి (రొటేటర్ కఫ్) శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. సర్జరీ అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసంలో పవన్ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ (గురువారం) పరామర్శించారు. హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై గవర్నర్ ఆరా తీశారు. వైద్యుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో విధుల్లోకి రావాలని గవర్నర్ ఆకాంక్షించారు. అలాగే, పవన్ స్వగృహంలోని



లైబ్రరీని గవర్నర్ నజీర్ సందర్శించారు. లైబ్రరీలోని పలు పుస్తకాలను పరిశీలించారు. రచయితలు, స్కాలర్స్, పబ్లిక్ పాలసీ నిపుణుల పుస్తకాలపై చర్చించారు. పవన్ అభ్యర్థనపై ఓ పుస్తకంపై గవర్నర్ ఆటోగ్రాఫ్ చేశారు. ఆప్యాయంగా వచ్చి పరామర్శించిన గవర్నర్‌కు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

# నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం

**అమరావతి, జులై 16:** నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమా నాశ్రయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తు న్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఉడాన్ 2.0 పథకం అమలు తీరుతెన్నులపై వర్క్‌షాప్‌లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని చెప్పారు. ప్రతిష్ఠాత్మక ఈ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించాలని కోరినట్టు తెలిపారు. ప్రధాని తేదీ ఖరారైన వెంటనే నెల రోజుల్లో విమాన కార్యకలాపాలు ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఉత్తరాంధ్రుల ఎన్నో ఏళ్ల కల భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం. సుమారు రూ.4750 కోట్లతో 2203 ఎకరాలు ఎకరాల్లో దీనిని నిర్మించారు. బోయింగ్ విమానాలు ఎయిర్ బస్, బోయింగ్




విమానాలు సులభంగా ల్యాండయ్యేలా 3,800 మీటర్ల పొడవు, 45 మీటర్ల వెడల్పున కేట్ ఐ - 1 రన్‌వే నిర్మించారు. ఐదు వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో 25,000ల టన్నుల సరకు రవాణా టెర్మినల్ నిర్మాణం చేపట్టారు. అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక, సాంకేతికత, భారీ మౌలిక వసతులతో గడువుకు ముందే నిర్మాణం పూర్తైంది. ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌లా పర్యాటకం సహా పలు రంగాల ప్రగతి సాధనకు గేమ్ ఛేంజర్‌గా మారనుంది. జీఎంఆర్ సంస్థ ఈ విమానాశ్రయంపై ప్రత్యేక శ్రద్ధ చూపింది. సముద్ర తీరానికి సమీపంలో ఉండటంతో ఎగిరే చేప ఆకృతిలో ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించింది. విమానాశ్రయ టెర్మినల్ సీలింగ్ సంప్రదాయ ముగ్గుల థీమ్‌తో అలరిస్తోంది. దీనికి అనుబంధంగా హోటళ్లు, కమర్షియల్ హబ్, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లతో జీఎంఆర్ ఏరో సిటీ అభివృద్ధి చేశారు. విశాఖ నుంచి విమానాశ్ర యానికి అనుసంధానంగా చేపట్టిన ఏడు రోడ్లలో ఐదు పూర్తయ్యాయి. మిగిలిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.: తొలి దశలో ప్రయాణికుల సామర్థ్యం ఏడాదికి 60 లక్షల మంది విస్తరణ, రెండో దశలో 1.2 కోట్లకు మూడో దశలో పూర్తి స్థాయి అభివృద్ధితో 1.8 కోట్ల మందికి సేవలు చేరువ చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ప్రయాణికుల రవాణాతోపాటు వ్యవసాయ, సముద్ర, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు ఊపందుకోనున్నాయిమరోవైపు ఇటీవలే భోగాపురం ఎయిర్‌పోర్ట్?కు కేంద్ర హోంశాఖ కీలక గుర్తింపు ఇచ్చింది. ఇమిగ్రేషన్, విదేశీయు ల చట్టం-2025 పరిధిలోకి ఈ విమాన శ్రయాన్ని చేర్చింది. ఈ మేరకు కేంద్రం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో కేటగిరీ-1 విమానాశ్రయాల జాబితాలో భోగాపురం 39వ స్థానంలోకి చేరింది. కేంద్ర హోంశాఖ నిర్ణయంతో ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి అంతర్జాతీయ విమానాల రాకపోకలకు మార్గం సుగమం కానుంది. ఈ నోటిఫికేషన్‌తో ఇమిగ్రేషన్ చెక్‌పోస్ట్‌గా భోగాపురం ఎయిర్‌పోర్ట్ గుర్తింపు పొందింది.

# పలాస ఘటనలో తప్పు ఎవరూ చేసినా ఉపేక్షించబోం

**విజయనగరం, జులై 16 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత= తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస ఘటనలో తప్పు ఎవరూ చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనను కూడా తాము సీరియస్‌గా తీసుకున్నామని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ నీచపు రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు. ఈరోజు (గురువారం) విజయనగరంలో హోం మంత్రి అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. బాధితులను పరామర్శించడానికి వచ్చిన ప్రతిసారి జగన్ రెడ్డి బలప్రదర్శన చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ హయాంలో ఒక్క మత్స్యకారుడిని పట్టించుకోలేదు.. విశాఖపట్నం మత్స్యకారుల విషయాన్ని జగన్



అండ్ కో రాజకీయం చేయడానికి ప్రయత్నించి విఫలమైందని అనిత విమర్శించారు. వైసీపీ హయాంలో ఒక్క మత్స్యకారుడిని కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహించారు. బోటు గల్లంతైన వెంటనే ప్రభుత్వం స్పందించి నేవీ అధికారులకు సమాచారం అందజేసిందని తెలిపారు. వెంటనే 72 గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. పోలీసుల సంక్షేమాన్ని పట్టించుకోలేదు..జగన్ హయాంలో పోలీసులను వాడుకున్నారే తప్పా వారి సంక్షేమాన్ని ఎందుకు పట్టించుకోలేదని అనిత ప్రశ్నించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పెండింగ్‌లోని పరిహారంయం నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు చెల్లిస్తామని మాటిచ్చారు. జిందాల్ పరిశ్రమకు సంబంధించి రైతులకు కూడా పరిహార చెక్కులను వెంటనే చెల్లిస్తామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# ఏపీలో సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభం




**అమరావతి, జులై 16 :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నాయి. తొలుత మున్సిపల్ ఎన్నికలను సెప్టెంబర్‌లో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా ఏపీ సర్కార్ భావిస్తోంది. ఈ నెల 27వ తేదీ నుంచి 45 రోజుల పాటు తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా నియోజకవర్గాల్లో ఇంటింటికీ వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రతిపక్ష నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్ ఎన్నికల ప్రచారంగా ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు జోనల్ కోఆర్డినేటర్లు, పార్టీ నేతల సమావేశంలో టీడీపీ అగ్రనేతలు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఖాళీగా ఉన్న నియామక పదవులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

# ఇంగ్లాండ్‌ను మట్టికరిపించిన అర్జెంటీనా



ఫిఫా ప్రపంచకప్ 2026 సెమీఫైనల్‌లో అర్జెంటీనా అద్భుతం చేసింది. ఓటమి అంచుల్లో నిలిచిన దశ నుంచి ఊహించని రీతిలో పుంజుకుని, చివరి ఏడు నిమిషాల్లో రెండు గోల్స్ కొట్టి ఇంగ్లాండ్‌పై 2-1 తేడాతో చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో అర్జెంటీనా బ్లాక్‌బస్టర్ విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లగా.. సుదీర్ఘకాలం తర్వాత వరల్డ్ కప్ ఫైనల్ చేరాలనే ఇంగ్లాండ్ కల మరోసారి చెదిరిపోయింది. ఫైనల్లో అర్జెంటీనా, స్పెయిన్ తలపడనున్నాయి. మ్యాచ్ తొలి సగభాగంలో ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. మొదటి హాఫ్‌లోనే ఏకంగా 19 ఫౌల్స్ నమోదయ్యాయంటే మ్యాచ్ ఎంత ఉత్కంఠగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. అయితే, మ్యాచ్ 55వ నిమిషంలో ఇంగ్లాండ్ ఆటగాడు ఆంథోనీ గోర్డాన్ అద్భుత గోల్‌తో జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. మోర్గాన్ రోజర్స్ కుడి వైపు నుండి అందించిన సూపర్ క్రాస్‌ను గోర్డాన్ గోల్‌గా మలిచాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ పూర్తి నియంత్రణలో ఉన్నట్లు కనిపించింది. అర్జెంటీనా దాడులను ఇంగ్లాండ్ గోల్‌కీపర్ జోర్డాన్ పిక్‌ఫోర్డ్ అద్భుతమైన సేవ్‌లతో అడ్డుకున్నాడు. మ్యాచ్ ముగియడానికి కేవలం ఐదు నిమిషాల సమయం మాత్రమే ఉన్న దశలో అర్జెంటీనా ఆట స్వరూపాన్నే మార్చేసింది. 85వ నిమిషంలో ఎంజో ఫెర్నాండెజ్ డి బాక్స్ వెలుపల నుండి కొట్టిన సంచలన లాంగ్-రేంజ్ షాట్ నేరుగా గోల్ పోస్ట్‌లోకి దూసుకెళ్లి స్కోరును 1-1తో సమం చేసింది. దీంతో ఇంగ్లాండ్ ఒక్కసారిగా ఒత్తిడిలో పడిపోయింది.

ఇక 92వ నిమిషంలో (ఇంజ్యూరీ టైమ్) లియోనెల్ మెస్సీ తన మేధావితనాన్ని ప్రదర్శించాడు. మెస్సీ అందించిన క్లాసిక్ క్రాస్‌ను సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ లౌటారో మార్టినెజ్ హెడర్ ద్వారా గోల్‌గా మలిచి అర్జెంటీనాకు 2-1తో తిరుగులేని ఆధిక్యాన్ని అందించాడు. ఈ గోల్‌తో అర్జెంటీనా ఆటగాళ్లు, అభిమానులు సంబరాల్లో మునిగిపోగా.. ఇంగ్లాండ్ ఆటగాళ్లు దిగ్భ్రాంతికి గురయ్యారు. అంతటా గట్టి మార్కింగ్‌లో ఉన్నప్పటికీ, కెప్టెన్ మెస్సీ రెండు అసిస్ట్‌లతో (గోల్స్ చేయడంలో సహకారం) అర్జెంటీనాను ఒంటిచేత్తో ఫైనల్‌కు నడిపించాడు. మరో సెమీఫైనల్‌లో ఫ్రాన్స్‌ను 2-0తో ఓడించిన స్పెయిన్‌తో ఆదివారం జరిగే ఫైనల్‌లో అర్జెంటీనా తలపడనుంది. ఈ గెలుపుతో అర్జెంటీనా తన ప్రపంచ కప్ టైటిల్‌ను నిలబెట్టుకోవడానికి కేవలం ఒకే ఒక్క విజయం దూరంలో నిలిచింది. మరోవైపు, ఇంగ్లాండ్‌కు 1966 తర్వాత మరోసారి వరల్డ్ కప్ ఫైనల్ చేరే అవకాశం తృటిలో చేజారిపోయింది.

# నీలో గొప్ప ట్యాలెంట్ ఉంది



**• గుర్నూర్ బ్రార్ పై ఫ్యాన్స్ కామెంట్స్**

ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా ఎట్టకేలకు విజయాన్ని అందుకుంది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో చిత్తు చిత్తుగా ఓడిన భారత జట్టు.. తొలి వన్డేలో మాత్రం ఘనవిజయాన్ని అందుకుంది. సీనియర్లు రావడంతో జట్టు బలంగా తయారైంది. మొదట బౌలర్లు ప్రతాపం చూపిస్తే.. ఆ తర్వాత బ్యాటర్లు రెచ్చిపోయారు. ఫలితంగా భారత జట్టు 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు విఫలం అయ్యారు. కోహ్లీ కేవలం 5 పరుగులు చేసి అవుటైతే.. రోహిత్ శర్మ 11 పరుగులు మాత్రమే చేశాడు. అయితే గిల్ (80 రిటైర్డ్ హర్ట్) జట్టుకు విజయాన్ని ఖాయం చేశాడు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ గెలవడానికి ముఖ్య కారణం బౌలర్లు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ ఆరంభంలో మంచి ప్రదర్శన చేసింది. ముఖ్యంగా బెన్ డకెట్ (43) అద్భుతంగా ఆడాడు. తొలి వికెట్‌కు బెతెల్ (14)తో కలిసి 61 పరుగులు జోడించారు. ఈ దశలో ఇంగ్లండ్ 300కు పైగా పరుగులు చేస్తుందని అంతా అనుకున్నారు. అయితే ఇక్కడే మ్యాచ్ మలుపు తిరిగింది. కొత్త బౌలర్ గుర్నూర్ బ్రార్ టీమిండియాకు బ్రేక్ ఇచ్చాడు. బంతిని అందుకున్న అతడు 3 బంతుల వ్యవధిలో 2 వికెట్లు తీశాడు. 13వ ఓవర్ వేసిన బ్రార్.. మొదట జాకబ్ బెతెల్‌ను అవుట్ చేశాడు. అనంతరం డేంజరస్ ప్లేయర్ బెన్ డకెట్‌ను అవుట్ చేశాడు. దాంతో ఇంగ్లండ్ 2 పరుగుల తేడాతో రెండు వికెట్లను కోల్పోయింది. ఇక ఇక్కడి నుంచి భారత జట్టు పుంజుకుంది. ఆ వెంటనే మరో డేంజరస్ ప్లేయర్ హ్యారీ బ్రూక్‌ను బుమ్రా అవుట్ చేశాడు. అంతే ఇంగ్లండ్ వెంటవెంటనే 3 వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత కూడా ఇంగ్లండ్ క్రమం తప్పకుండా వికెట్లను కోల్పోయింది. ఒక దశలో 61 పరుగులకు వికెట్ లేకుండా ఉన్న ఇంగ్లండ్.. 46 పరుగుల తేడాతో 6 వికెట్లను కోల్పోయింది. గుర్నూర్ బ్రార్ 9 ఓవర్లలో 2 వికెట్లు తీశాడు. అయితే మ్యాచ్ మధ్యలో కాస్త అతి కూడా చేశాడు. బెన్ డకెట్ నేరుగా కొట్టిన షాట్‌ను అడ్డుకున్న బ్రార్.. బంతిని డకెట్ వైపు విసిరాడు. ఆ తర్వాత బంతిని డకెట్ సిక్సర్ బాదాడు. సోషల్ మీడియాలో.. ఇలాంటి అతి పనులు చేయకు బ్రార్.. నీలో గొప్ప ట్యాలెంట్ ఉందంటూ ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

# వన్డే ప్రపంచకప్‌లో సెమీస్‌కు ముందు సూపర్-7

**టీ20 ప్రపంచకప్‌లో సూపర్-8కు బదులు సూపర్-10**

**వన్డే, టి20 ప్రపంచకప్‌లలో కీలక మార్పులు**

**వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ నుంచి అమలు**

రాబోయే ఐసీసీ టోర్నీల ఫార్మాట్లలో కీలక మార్పులు చూడబోతున్నాం. 2027 వన్డే ప్రపంచకప్‌లో సెమీస్‌కు ముందు సూపర్-7 దశ జరగనుంది. 2028 టీ20 ప్రపంచకప్‌లో సూపర్-8కు బదులు సూపర్-10 నిర్వహించనున్నారు. టోర్నీలపై ఆసక్తిని జట్ల మధ్య పోటీని పెంచేందుకు ఈ నిర్ణయాలు తీసుకుంటున్నామని ఐసీసీ తెలిపింది. 2023 వన్డే ప్రపంచకప్‌లో 10 జట్లు పోటీపడగా.. వచ్చే ఏడాది 14 జట్లు తలపడనున్నాయి. 10 జట్లు నేరుగా టోర్నీకి అర్హత సాధిస్తాయి. క్వాలిఫయర్స్ ద్వారా మరో నాలుగు జట్లు ఎంపికవుతాయి. 11వ స్థానంతో ప్రపంచకప్‌నకు వచ్చే జట్టు.. నేరుగా గ్రూప్ దశలో తలపడుతుంది. 12, 13, 14వ స్థానాలతో టోర్నీకి అర్హత సాధించిన జట్లు గ్రూప్ దశకు ముందు 'సూపర్ సిరీస్' రౌండ్ ఆడతాయి. ఇందులో అగ్రస్థానం దక్కించుకున్న టీమ్ గ్రూప్ దశకు అర్హత సాధిస్తుంది. గ్రూప్ దశలో 12 జట్లు రెండు గ్రూప్‌లుగా విడిపోతాయి. ప్రతి గ్రూప్ నుంచి 3 జట్లు, మొత్తంగా నాలుగో ఉత్తమ టీమ్ సూపర్-7 దశకు చేరుకుంటాయి. అక్కడ రౌండ్ రాబిన్ పద్ధతిలో తలపడి టాప్-4లో నిలిచిన జట్లు సెమీస్‌కు చేరుకుంటాయి. సంయుక్త ఆతిథ్య దేశాలుగా దక్షిణాఫ్రికా, జింబాబ్వే నేరుగా ప్రపంచకప్‌నకు అర్హత పొందుతాయి. నమీబియా అసోసియేట్ దేశం కావడంతో అర్హత టోర్నీ ఆడాల్సివుంటుంది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే కాకుండా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 8 ఉత్తమ జట్లు టోర్నీకి అర్హత పొందుతాయి. టీ20 ప్రపంచకప్‌లో సూపర్-8 విధానానికి బదులు సూపర్-10ను ప్రవేశపెట్టింది ఐసీసీ. మొదట 20 జట్లను అయిదు గ్రూపులుగా విభజిస్తారు. ప్రతి గ్రూప్ నుంచి రెండు టీమ్‌లు సూపర్-10 దశకు చేరుకుంటాయి. ఇక్కడ అయిదేసి జట్లు రెండు గ్రూపులుగా విడిపోతాయి. ప్రతి గ్రూప్ నుంచి అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు నేరుగా సెమీస్‌కు చేరుతాయి. మిగతా రెండు బెర్తుల కోసం 2వ స్థానంలో ఉన్న జట్లు ప్రత్యర్థి గ్రూప్‌లోని మూడో స్థానంలో ఉన్న టీమ్‌లను ఢీకొంటాయి. ఇందులో గెలిచిన జట్లు సెమీస్ చేరుకుంటాయి. 2028లో జరిగే టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది.




# మైదానంలో తీవ్ర ఉద్రిక్తత

**• అర్జెంటీనా ప్లేయర్ తలపై కొట్టిన ఇంగ్లాండ్ స్టార్**




ఫిఫా వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత మైదానంలో ఊహించని షాకింగ్ డ్రామా నడిచింది. అర్జెంటీనా చేతిలో 2-1 తేడాతో ఇంగ్లాండ్ ఘోర పరాజయం పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే, రెఫరీ ఫైనల్ విజిల్ వేసిన వెంటనే, మ్యాచ్‌ను గెలిచిన ఆనందంలో అర్జెంటీనా ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా, ఇంగ్లాండ్ స్టార్ మిడ్‌ఫీల్డర్ జూడ్ బెల్లింగ్‌హామ్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. ఓటమి భారంతో కోపంతో ఊగిపోయిన బెల్లింగ్‌హామ్, ఒక అర్జెంటీనా ఆటగాడి వద్దకు వెళ్లి అతడి తలపై కొట్టాడు. దీంతో మైదానంలో ఒక్కసారిగా ఉత్కంఠ, ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. నిజానికి మ్యాచ్ చివరి నిమిషం వరకు ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య తీవ్రమైన పోటీ నడిచింది. చివరి నిమిషాల్లో కమ్ బ్యాక్ ఇచ్చిన అర్జెంటీనా.. వరుసగా రెండోసారి ఫైనల్ చేరింది. దీంతో ఇంగ్లాండ్ ఆటగాళ్లు తీవ్ర ఒత్తిడి, నిరాశకు గురయ్యారు. మ్యాచ్ ముగిశాక అర్జెంటీనా ఆటగాళ్ల సంబరాలు స్లెడ్జింగ్ బెల్లింగ్‌హామ్‌కు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించినట్లు తెలుస్తోంది. దీంతో సహనం కోల్పోయిన జూడ్.. అర్జెంటీనా ఆటగాడు బార్కో తలపై కొట్టాడు. బార్కో ఏదో అన్న తర్వాతే జూడ్.. కొట్టినట్లు తెలుస్తోంది. ఇది జరిగిన వెంటనే అర్జెంటీనా ఆటగాళ్లు వెంటనే బెల్లింగ్‌హామ్‌ను చుట్టుముట్టారు. దాంతో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య పెద్ద ఎత్తున తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. మైదానంలో వాతావరణం మరింత వేడెక్కడంతో వెంటనే మిగతా ఆటగాళ్లు.. కగలజేసుకుని, ఇద్దరికీ సర్ది చెప్పారు. ఇక ఇదే మ్యాచులో మెస్సీతోనూ ఓ దశలో ఇంగ్లాండ్ స్టార్ బెల్లింగ్‌హామ్ వాగ్వాదానికి దిగాడు. క్రికెట్‌లో భారత్, పాక్ మ్యాచ్ అంటే ఎంత క్రేజ్ ఉంటుందో.. ఫిఫా ప్రపంచకప్‌లోనూ అర్జెంటీనా, ఇంగ్లాండ్ మ్యాచ్‌కు అంతే క్రేజ్ ఉంది. ఫాక్ లాండ్ దీవుల కోసం 1982లో ఈ రెండు దేశాల మధ్య సుమారు 74 రోజుల పాటు ఘర్షణ జరిగింది. ఇంగ్లాండ్ పైచేయి సాధించడంతో.. అర్జెంటీనా సంధి కుదుర్చుకుంది. ఈ ఘర్షణల్లో ఇరు దేశాలకు చెందిన సుమారు 900 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇది గుర్తుపెట్టుకున్న అర్జెంటీనా ఆటగాళ్లు మ్యాచ్ తర్వాత 'ఫాక్ లాండ్స్ అర్జెంటీనాదే' అని రాసి ఉన్న బ్యానర్‌ను ప్రదర్శించడం గమనార్హం. దీంతో ఈ విషయంపై ఇప్పటికీ రెండు దేశాల మధ్య వైరం కొనసాగుతోందని స్పష్టమైంది.

# ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో మెస్సీ సరికొత్త రికార్డులు



హైదరాబాద్ : అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ ఫిఫా ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో 10 గోల్స్‌కు అసిస్ట్‌లు నమోదుచేసిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పారు. దీంతో అతని మొత్తం అసిస్ట్‌ల సంఖ్య 12కు చేరింది. ఇంగ్లాండ్‌పై అర్జెంటీనా సాధించిన ఫిఫా ప్రపంచకప్ 2026 సెమీఫైనల్ విజయంలో రెండు అసిస్ట్‌లు అందించడంతో మెస్సీ ఈ మైలురాయిని చేరుకొన్నాడు. 1966 నుంచి ప్రపంచకప్ చరిత్రలో మరే ఇతర ఆటగాడు 8 కంటే ఎక్కువ అసిస్ట్‌లు చేయలేదు.

శుక్రవారం ,
జూలై 17, 2026

PRGI NO: APTEL/26/A1204
కింగ్ డైలీ న్యూస్ పేపర్
King Daily News Paper



# భర్తతో విడాకులు.. 12 ఏళ్లు ఒంటరిగా.



బాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె మంచి క్రేజ్ సంపాదించుకున్న హీరోయిన్. ముఖ్యంగా బుల్లితెరపై తనదైన ముద్ర వేసింది. అయితే 41 ఏళ్ల వయసులో మరో పెళ్లి చేసుకోవడానికి రెడీ అయ్యింది. ఆమె మరెవరో కాదు.. జెన్నిఫర్ వింగెట్. పలు సీరియల్స్ ద్వారా హిందీ సినీరంగంలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. హిందీ టెలివిజన్ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటీమణులలో ఒకరు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఆమె తన వ్యక్తిగత జీవితం కంటే తన కెరీర్‌పైనే ఎక్కువ దృష్టి సారించారు. అయితే ఇప్పుడు, ఆమె రెండవ వివాహం గురించిన వార్త సోషల్ మీడియాలో, వినోద పరిశ్రమలో వైరలవుతుంది. జెన్నిఫర్ వింగెట్‌కు చిన్నప్పటి నుంచే నటనపై అమితమైన ఆసక్తి ఉండేది. బాలనటిగా, ఆమె 'అకేలే హమ్ అకేలే తుమ్', 'రాజా కీ ఆయేగీ బారాత్', 'రాజా కో రాణి సే ప్యార్ హో గయా' వంటి అనేక చిత్రాలలో నటించారు. ఆమె చిన్న వయసులోనే కెమెరా ముందుకు వచ్చి, ఆ తర్వాత టెలివిజన్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. బూమ్ బూమ్, కసౌతీ జిందగీ కే, క్యా హోగా నిమ్మో కా, కహీ తో హోగా, సరస్వతీ చంద్ర , బేహద్ వంటి సీరియల్స్‌లో జెన్నిఫర్ నటన ఆమెకు అపారమైన ప్రజాదరణను తెచ్చిపెట్టింది. ముఖ్యంగా బేహద్‌లో ఆమె నటన అభిమానులు , విమర్శకుల నుండి మంచి ఆదరణ పొందింది. అయితే కెరీర్ మంచి ఫాంలో ఉండగానే.. 'దిల్ మిల్ గయే' చిత్రంలో తన సహనటుడైన కరణ్ సింగ్ గ్రోవర్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. కొన్నాళ్లు ప్రేమలో ఉన్న వీరిద్దరు 2012లో వివాహం చేసుకున్నారు. కానీ పెళ్లైన రెండేళ్లకే మనస్పర్థలతో ఇద్దరూ 2014లో విడాకులు తీసుకున్నారు. డివోర్స్ తర్వాత కరణ్ సింగ్ నటి బిపాషా బసును వివాహం చేసుకున్నారు.కానీ జెన్నిఫర్ మాత్రం పూర్తిగా తన కెరీర్ పై దృష్టి పెట్టారు. దాదాపు 12 సంవత్సరాలుగా ఒంటరిగానే ఉంటూ వరుస

# కిరణ్ అబ్బవరం బర్త్ డే స్పెషల్.





అటు ప్రొఫెషనల్ లైఫ్ పరంగానూ, ఇటు పర్సనల్ లైఫ్ పరంగానూ ప్రస్తుతం ఫుల్ జోష్ లో ఉన్నాడు టాలీవుడ్ హీరో కిరణ్ అబ్బవరం. క, కే- ర్యాంప్ వంటి సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న హీరో కిరణ్ గతేడాది తండ్రిగా ప్రమోషన్ కూడా పొందాడు.

ఈ ఏడాది కిరణ్ నటించిన సినిమాలు రిలీజ్ కాకపోయినా అతను నిర్మించిన తిమ్మరాజుపల్లి టీవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చిన్న సినిమానే అయినా కంటెంట్ పరంగా, మేకింగ్ పరంగానూ ఈ మూవీకి ప్రశంసలు వచ్చాయి. ముఖ్యంగా ఓటీటీలో ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది.ఈ ఏడాది కిరణ్ నటించిన సినిమాలు రిలీజ్ కాకపోయినా అతను నిర్మించిన తిమ్మరాజుపల్లి టీవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చిన్న సినిమానే అయినా కంటెంట్ పరంగా, మేకింగ్ పరంగానూ ఈ మూవీకి ప్రశంసలు వచ్చాయి. ముఖ్యంగా ఓటీటీలో ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది.ఇక హీరోగా ప్రస్తుతం ది చెన్నై లవ్ స్టోరీ అనే సినిమాలో నటిస్తున్నాడు కిరణ్ అబ్బవరం. ఇందులో తెలుగమ్మాయి శ్రీ గౌరిప్రియ హీరోయిన్ గా నటించింది. 'బేబీ' మూవీ దర్శకుడు సాయి రాజేష్ ఈ సినిమాకు కథను అందించగా, రవి నంబూరి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇక హీరోగా ప్రస్తుతం ది చెన్నై లవ్ స్టోరీ అనే సినిమాలో నటిస్తున్నాడు కిరణ్ అబ్బవరం. ఇందులో తెలుగమ్మాయి శ్రీ గౌరిప్రియ హీరోయిన్ గా నటించింది. 'బేబీ' మూవీ దర్శకుడు సాయి రాజేష్ ఈ సినిమాకు కథను అందించగా, రవి నంబూరి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ ఎమోషనల్ లవ్ స్టోరీ జులై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్లలో బిజీ బిజీగా ఉంటున్నాడు కిరణ్. కాగా బుధవారం (జులై 15) ఈ యంగ్ అండ్ ట్యాలెంటెడ్ హీరో పుట్టిన రోజు. దీంతో పలువురు సినీ ప్రముఖులు అతనికి బర్త్ డే విషెస్ చెప్పారు.ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ ఎమోషనల్ లవ్ స్టోరీ జులై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్లలో బిజీ బిజీగా ఉంటున్నాడు కిరణ్. కాగా బుధవారం (జులై 15) ఈ యంగ్ అండ్ ట్యాలెంటెడ్ హీరో పుట్టిన రోజు. దీంతో పలువురు సినీ ప్రముఖులు అతనికి బర్త్ డే విషెస్ చెప్పారు. ఇక కిరణ్ పుట్టిన రోజును పురస్కరించుకుని అతని భార్య, ఒకప్పటి హీరోయిన్ రహస్య గోరఖ్ సోషల్ మీడియా వేదికగా బర్త్ డే విషెస్ చెప్పింది. ఇదే సందర్భంగా తన ఫ్యామిలీకి సంబంధించి కొన్ని ఆసక్తికరమైన ఫొటోలను ఇన్ స్టా గ్రామ్


# అప్పుడు తండ్రితో ఇప్పుడు కొడుకుతో





సినిమా ఇండస్ట్రీలో 22ఏళ్లుగా తిరుగులేని స్టార్ డమ్ సొంతం చేసుకుంది లేడీ సూపర్ స్టార్ నయన తార. కెరీర్ బిగినింగ్లో ఈ అమ్మడు చిన్న చిన్న పాత్రలు సెకండ్ హీరోయిన్ రోల్స్ చేసింది. రజినీకాంత్ నటించిన చంద్రముఖి, సూర్యతో కలిసి గజినీ సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గా నటించినా ఆతర్వాత మెయిన్ హీరోయిన్ గా మారి బ్లాక్ బస్టర్స్ అందుకుంటుంది.

అంతే కాదు స్టార్ హీరోలకు సమానంగా రెమ్యునరేషన్ అందుకుంటూ దూసుకుపోతుంది. తెలుగు, తమిళ్ హిందీ భాషల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది అందాల భామ. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోనూ సత్తా చాటుతుంది. ప్రస్తుతం నయన్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్ గా రాణిస్తుంది. అంతే కాదు స్టార్ హీరోలకు సమానంగా రెమ్యునరేషన్ అందుకుంటూ దూసుకుపోతుంది. తెలుగు, తమిళ్ హిందీ భాషల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది అందాల భామ. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోనూ సత్తా చాటుతుంది. ప్రస్తుతం నయన్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్ గా రాణిస్తుంది. రీసెంట్ గా మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది. ఈ హిట్ తో నయన్ పేరు మరోసారి టాలీవుడ్ లో మారుమ్రోగుతుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సూపర్ హిట్ అందుకుంది. ప్రస్తుతం నయన్ ఒక్కో సినిమాకు రూ.25 నుంచి రూ.30 కోట్లు పారితోషకం తీసుకుంటుందని తెలుస్తుంది..రీసెంట్ గా మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది. ఈ హిట్ తో నయన్ పేరు మరోసారి టాలీవుడ్ లో మారుమ్రోగుతుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సూపర్ హిట్ అందుకుంది. ప్రస్తుతం నయన్ ఒక్కో సినిమాకు రూ.25 నుంచి రూ.30 కోట్లు పారితోషకం తీసుకుంటుందని తెలుస్తుంది..ఇప్పటివరకు ఏ హీరోయిన్ సైతం ఇంతగా పారితోషికం తీసుకోలేదని ఇండస్ట్రీ టాక్. ఇదిలా ఉంటే ఇప్పుడు నయన్ ఓ స్టార్ హీరో సినిమాలో నటిస్తుందని తెలుస్తుంది. ఆ హీరో ఎవరో కాదు



# అయ్యగారి'ని కలిశానోచ్.. ఎట్టకేలకు అఖిల్‌ను కలిసిన వీరాభిమాని..

ఎట్టకేలకు తన 'అయ్యగారి'ని కలిశాడీ వీరాభిమాని. తన అభిమాన హీరో కళ్ల ముందు కనిపించే సరికి అతను ఆనందం పట్టలేకపోయాడు. ఉబికి వస్తోన్న కన్నీళ్లతో హీరో వద్దంటున్నా అతని కాళ్లమీద పడబోయాడు. ఇంకోసారి ఈ అవకాశం వస్తుందో రాదో అనుకుని గట్టిగా హత్తుకున్నాడు. ఈ జన్మకు ఇది చాలని ఎమోషనల్ అయ్యాడు... ఇది బుధవారం రాత్రి (జులై 15) హీరో అఖిల్ అక్కినేనిని కలిసినప్పుడు అతని వీరాభిమాని పొందిన ఆనంద క్షణాలు. ' అయ్యగారే నెంబర్ వన్' అంటూ సోషల్ మీడియాలో సందడి చేసే అఖిల్ వీరాభిమాని గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. అఖిల్ సినిమా రిలీజైనప్పుడల్లా థియేటర్ల దగ్గర తెగ సందడి చేస్తుంటాడు గుంటూరుకు చెందిన నాగరాజు. అలా ఇటీవల లెనిన్ సినిమా రిలీజ్ సమయంలోనూ థియేటర్ కు వచ్చి తెగ సందడి చేశాడు నాగరాజు. హీరో కటౌట్లకు పూజలు చేయడం, కొబ్బరి కాయలు కొట్టడం ఇలా ఎన్నో పనులతో అఖిల్ పై తనకున్న ప్రేమను చాటుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాల బాగా వైరల్ అయ్యాయి. హీరో అఖిల్ కూడా ఈ వీడియోలను చూసి బాగా మురిసిపోయాడు. అవకాశం వచ్చినప్పుడు కచ్చితంగా నాగరాజును కలుస్తానని కూడా మాట ఇచ్చాడు. ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకున్నాడు అక్కినేని అందగాడు.బుధవారం నాగరాజును తన దగ్గరకు పిలిపించుకున్నాడు అఖిల్. అంతే.. తన అభిమాన హీరోను కళ్ల ముందు చూసే సరికి నాగరాజు ఆనందం పట్టలేకపోయాడు. అఖిల్ వద్దంటున్నా అతని కాళ్ల మీద పడబోయాడు. చివరకు తన హీరోను గట్టిగా హత్తుకుని కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ జన్మకు ఇది చాలాని ఎమోషనల్ అయ్యాడు. ఇందుకు సంబంధించిన వీడియోను అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ తమ అధికారిక ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతోంది. దీనిని చూసిన నెటిజన్లు బాగా ఎమోషనల్ అవుతున్నారు.'కన్నీళ్లతో మా బాధను ముడిపెట్టొద్దు'.. జానకి మనవరాలు ఎమోషనల్ఇక నాగరాజు విషయానికి వస్తే.. ఇతనిది గుంటూరు. రోడ్డుపై పండ్ల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయమేమిటంటే.. నాగరాజు కేవలం అఖిల్ సినిమా రిలీజైనప్పుడు మాత్రమే కనిపిస్తాడు. మిగతా సమయాల్లో పండ్ల వ్యాపారం పనిలోనే నిమగ్నమై ఉంటాడు. ఇక ఒక హీరో అభిమానులు మరో హీరోపై ట్రోలింగ్ లు, ఫ్యాన్ వార్లు చేసుకుంటారు. కానీ నాగరాజు మాతరం వీటికి చాలా దూరంగా ఉంటాడు. సోషల్ మీడియాలో తనకున్న గుర్తింపుతో చాలా సులభంగా డబ్బు సంపాదించుకునే అవకాశముంది. కానీ నాగరాజుకు మాత్రం అలాంటి ఆశలేమీ లేవు. ఒక సాధారణ అభిమానిగానే ఉండడానికి అతను ఇష్టపడుతున్నాడు.

# అయ్యగారే నెంబర్ వన్

అక్కినేని అఖిల్ ప్రధాన పాత్రలో నటించిన లేటేస్ట్ మూవీ లెనిన్. డైరెక్టర్ మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో అఖిల్ సరసన భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించింది. శుక్రవారం జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీ ఉదయం నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. ఈ క్రేజీ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ సినిమాను చూసేందుకు అడియన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ఇక మొదటి రోజే ఈ సినిమాకు ఊహించని స్థాయిలో కలెక్షన్స్ వచ్చాయి. తాజాగా ఈ మూవీ బాక్సాఫీస్ లెక్కలు అధికారికంగా ప్రకటించారు మేకర్స్. సినిమాకు వస్తున్న రెస్పాన్స్ గురించి చెబుతూ.. చిత్ర నిర్మాణ సంస్థ లెనిన్ మూవీ వరల్డ్ వైడ్ కలెక్షన్స్ అధికారిక పోస్టర్ రిలీజ్ చేసింది.లెనిన్ సినిమా మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.16.7 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. అఖిల్ కెరీర్ లోనే ఎంట్రీ ఇచ్చి పదేళ్లు పూర్తైనా ఇప్పటివరకు సరైన హిట్టు పడలదనే వెలితిని ఈ సినిమా తుడిచేసింది. సినిమా ప్రారంభం నుంచే అఖిల్ పర్ఫార్మెన్స్, స్క్రీన్ ప్లే ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ చిత్రానికి జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్, ఇంటర్వెల్ ట్విస్టులు ప్రేక్షకులను ఆద్యంతం మెప్పిస్తున్నాయి. ఇక ఇప్పుడు రెండవ శనివారం, ఆదివారం కావడంతో ఈ సినిమా వసూళ్లు మరింత పెరగడం ఖాయమని తెలుస్తోంది. ముఖ్యంగా ఈచిత్రానికి ప్రధాన బలం స్క్రీన్ ప్లే అని సినీ విశ్లేషకులు అంటున్నారు. పక్కా మాస్ ఎలిమెంట్స్, స్క్రీన్ ప్లేతో విమర్శకులను మెప్పించాడు డైరెక్టర్ మురళీ కిషోర్ అబ్బూరి. ప్రస్తుతం ఈ మూవీ థియేటర్లలో దూసుకుపోతుంది.





# నా సినిమాలు వాళ్లకే ఎక్కువ నచ్చుతున్నాయి.



యంగ్ హీరో తిరువీర్, ట్యాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ విలేజ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఓ..! సుకుమారి'తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. విమర్శకుల ప్రశంసలు పొందిన తొలి సినిమా 'శివం భజే' తర్వాత ఈ బ్యానర్ లో రూపొందుతన్న చిత్రమిది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్స్, టీజర్, సాంగ్స్, ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. జూలై 17న ఈ సినిమా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హీరో తిరువీర్ తిరువీర్ మాట్లాడుతూ.. నటుడిగా చాలా ఆనందంగా ఉంది. అలాగే మనతో సినిమా చేసిన నిర్మాత బాగుండాలి, దర్శకుడికి మంచి పేరు రావాలి, ప్రేక్షకులు ప్రతి సినిమాను ఆదరించాలని కూడా ఒక బాధ్యత ఉంటుంది. ఈ ఏడాది నా నుంచి వస్తున్న రెండో సినిమా ఇది. ఇంకా రెండు సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటివరకు నా సినిమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. ఇకపై కూడా నా ప్రతి సినిమా ప్రేక్షకులకు నచ్చాలని కోరుకుంటున్నాను. మన కో-స్టార్స్ మంచి పెర్ఫార్మర్స్ అయితే మనం కూడా ఇంకా బాగా నటించడానికి ప్రయత్నిస్తాం. ఒక నటుడికి ఎదుటి నటుడి రియాక్షన్‌ను బట్టి కూడా నటించే అవకాశం పెరుగుతుంది. ఆ విషయంలో ఐశ్వర్య రాజేష్ గారు, నిత్యా మీనన్ గారు లాంటి మంచి నటీమణులతో పనిచేయడం ఎప్పుడూ ఛాలెంజింగ్‌గా ఉంటుంది. వాళ్లతో కలిసి పనిచేసినప్పుడు మన నటన కూడా మరింత మెరుగవుతుంది.ఇంతకుముందు ఐశ్వర్య గారితో 'టక్ జగదీష్' సినిమాలో పనిచేశాను. కానీ హీరో, హీరోయిన్‌గా కలిసి నటించడం మాత్రం ఈ సినిమాతోనే జరిగింది. ఈ సినిమాలో పనిచేసిన చాలామందితో గతంలోనే కలిసి పనిచేయడం వల్ల సెట్లో చాలా కంఫర్ట్‌గా అనిపించింది. ఐశ్వర్య గారితో సీన్స్ చేసేటప్పుడు చాలా విషయాలు చర్చించేవాళ్లం. ఆమె తన అనుభవాలను నాతో పంచుకునేవారు. అది నాకు

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151.